
# శ్రీదత్త లక్ష్మీ నవయోగ వ్రతకల్పము (జన్మసాఫల్య వ్రతం)


(నవనారసింహ, నవనాథ & అష్టసిద్ధిదేవతా అష్టోత్తర శతనామావలి సహిత)




Sripada Sri Guru Sangamam
Seva Trust






EAST
NORTHEAST
Mahima
SOUTHEAST
Anima
Laghima
NORTH
Vasitva
Eesitva
SOUTH
Anagha Swami
Anagha Devi
Prakamya
Prapthi
NORTHWEST
Kamavasayita
SOUTHWEST
WEST


Karanja
Varaha
Bhargava
Malola
Yogananda
Ahobila
Chatravata
Jwala
Pavana

ఓం శ్రీ గురుభ్యోనమః హరి ః ఓమ్
ద్రాం దత్తాత్రేయాయ నమః
సద్గురు శ్రీ షిర్డీ సాయినాథాయనమః

## జన్మ సాఫల్య వ్రతమునకు కావలసిన పూజా సామాగ్రి పట్టిక

పసుపు -

కుంకుమ -

తమలపాకులు -

వక్కలు -

అరటిపండ్లు -

అగరువత్తులు -

హారతి కర్పూరం -

గంధం -

అక్షితలు -

పుష్పాలు -

దీపారాధన కుందులు -

నెయ్యి -

వత్తులు -

కొబ్బరికాయలు - 16

కలశములు - 11

(వాటిపై కొబ్బరికాయలను అలంకరించి వుంచవలెను.

సూచన: అలంకారమన్న దత్త ప్రభువునకు ప్రీతి కావున యధావిధిగా చేసిన మంచిది.

# శ్రీ దత్త లక్ష్మి నవయోగ వ్రతము

## జన్మ సాఫల్య వ్రత విధానము

ప్రథమ భాగము

(ప్రారంభ పూజ)

ఓం శ్రీ గురుభ్యో నమః

శ్రీ మహాగణాధిపతియే నమః

హరి ః ఓం

ఓం దేవీం వాచమజనయంత దేవాస్తాం విశ్వరూపాః
వశవో వదంతి సానో మంద్రేష మూర్జందుహానా
ధేనుర్వాగస్మాను పసుష్టుతైతు
ఆయం ముహూర్తస్సుముహూర్తోస్తు॥

యాః ఫలనీర్యా అఫలా, అపుష్పయాశ్చపుష్పిణీః బృహస్పతి ప్రసూతా
స్థానో ముంచంత్వగ్ం హసః ఫలం మనోరథ ఫలం పుత్ర పౌత్ర ప్రవర్ధనమ్.
యస్మాత్తస్మాచ్ఛివం మేస్యాత్తతః శాంతిమ్ ప్రయచ్ఛమే ఫలదాన కల్పోక్త
సంపూర్ణ సకల జన్మ సాఫల్య ఫల ప్రాప్తిరస్తు

గంట వాయించాలి.

### ఘంటానాదం

ఆగమార్థంతు దేవనాం - గమనార్థంతు రాక్షసాం
కురుఘంటారావం - తత్ర దేవతాహ్వాన లాంఛనం॥
తదేవ లగ్నం సుదినం త దేవ తారాబలం చంద్రబలం
తదేవ విద్యాబలం, దైవబలం,
తదేవ లక్ష్మీపతే యాంఘ్రి యుగ్మం స్మరామి.

దీపారాజనం కరిష్యే - (దీపం వెలిగించాలి)

బోధీపత్వం బ్రహ్మ రూపం అంధకార నివారక ః
ఇమం మయా కృతం పూజా గృహం తేజో ప్రవర్ధయః

- దీపారాధన కుందులకి పసుపు, కుంకుమ రాయాలి.



భక్త్యా దీపం ప్రయచ్ఛామి
దేవాయ పరమాత్మనే
త్రాహిమాం నరకాద్ఘోరాత్
దీపం జ్యోతి నమోస్తుతే

దీపం వెలిగించి -

ఆపై దీపానికి నమస్కారం చేయాలి.

సూర్య జ్యోతి స్వరూపస్య
ఆత్మ జ్యోతి ప్రకాశయ
ఇతి దేవం సంప్రార్థ్యం
గంధ పుష్పైర్భి రక్షితాన్ -

పైన వివరించిన మంత్రములను చదివి అక్షింతలు దేవునిపై వేసి ఈ క్రింది మంత్రమును చదువవలెను.

॥ యశ్శివో నామ రూపాభ్యాం యాదేవీ సర్వమంగళా
తయోసం స్మరణా త్పుంసాం సర్వతో జయ మంగళమ్॥

శ్లో॥ శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజమ్
ప్రసన్న వదనం ధ్యాయేత్ సర్వ విఘ్నోపశాంతయే -

- అగజానన పద్మార్కం గజానన మహర్నిశం
అనేక దంతం భక్తానాం - ఏక దంత ముపాస్మహే -

- ఓం - గురుబ్రహ్మ - గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః
గురు స్సాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీ గురువేనమః

- ఓం - పుండరీకాక్షాయ - అని మూడుసార్లు అనాలి ఆపై
అపవిత్రం పవిత్రోవా సర్వావస్థాం గతో పివా యస్మరేత్ పుండరీకాక్షం
సబాహ్యాభ్యాంతరః శుచిః

అని పైన నీళ్లు చల్లుకోవాలి.

### తరువాత ఆచమనం

ఉద్ధరిణెతో నీళ్లు చేతిలో పోసుకొని మూడుసార్లు తాగాలి – అలా తాగుతూ

| | |
|---|---|
| ఓం కేశవాయ స్వాహా | ఓం వాసు దేవాయ నమః |
| ఓం నారాయణయ స్వాహా | ఓం ప్రద్యుమ్నాయ నమః |
| ఓం మాధవాయ స్వాహా | ఓం అని రుద్ధాయ నమః |
| ఓం గోవిందాయనమః | ఓం పురుషోత్తమాయ నమః |
| ఓం విష్ణవే నమః | ఓం అథోక్షజాయ నమః |
| ఓం మధుసూధనాయన నమః | ఓం నారసింహాయ నమః |
| ఓం త్రివిక్రమాయ నమః | ఓం అచ్యుతాయ నమః |
| ఓం వామనాయన నమః | ఓం జనార్ధనాయ నమః |
| ఓం శ్రీధరాయ నమః | ఓం ఉపేంద్రాయ నమః |
| ఓం హృషీకేశాయ నమః | ఓం హరయే నమః |
| ఓం పద్మనాభాయ నమః | ఓం శ్రీ కృష్ణాయ నమః |
| ఓం దామోదరాయ నమః | ఓం శ్రీ కృష్ణ పరబ్రహ్మణే నమః |
| ఓం సంకర్షణాయ నమః | |

తరువాత చేతిని కడుగు కోవాలి.

ఆ తరువాత చేతిలోకి అక్షింతలు తీసుకొని (ప్రాణాయమ్య)

ఉత్తిష్టంతు భూత పిశాచా ఏతే భూమి భారకా
ఏతేషామవిరో ధేనా బ్రహ్మ కర్మ సమారభే –

ఓం భూః – ఓం భువః – ఓం సువః – ఓం మహః – ఓం జనః – ఓం తపః – ఓం సత్యం – ఓం – తత్సవిÅతుర్వరేణ్యం – భర్గోదేవస్య ధీమహి – ధియో / యోనః ప్రచోదయాత్ – ఓమాపోజ్యోతి రసోమృతం బ్రహ్మభూర్భువ స్సువరోమ్.

అని వాసన చూసి వెనకకి వేసుకోవలెను.

### అధః గణపతి పూజా

తమలపాకుతో పసుపు వినాయకుని తయారు చేసి మండపం ముందుంచి



నమస్కరించి

గణానాంత్వాం గణపతి గ్ం హవామహే
కవిం కవీనాం ముపమశ్రవస్తమమ్
జ్యేష్ఠరాజం బ్రహ్మణాం బ్రహ్మణస్పత
ఆనశ్శృణ్వ న్నూతి భి సీదసాదనమ్
ఓం శ్రీ మహా గణాధిపతియే నమః

ధ్యాయామి – ధ్యానం సమర్పయామి
ఆవాహయామి – ఆసనం సమర్పయామి

అని పసుపు, కుంకుమ, అక్షింతలు వేయవలెను.

**ఆ తరువాత**

**ధ్యానం**

– ఆపదా మపహర్తారం దాతారం సర్వ సంపదాం
లోకాభిరామం శ్రీరామం భూయో భూయో నమామ్యహమ్॥

– సర్వమంగళ మాంగళ్యే శివే సర్వార్థ సాధికే –
శరణ్యే త్ర్యంబకే దేవీ – నారాయణి నమోస్తుతే॥

అని నమస్కరించి అక్షింతలు తీసుకొని

ఓం శ్రీ లక్ష్మీ నారాయణాభ్యాం నమః
ఓం ఉమా మహేశ్వరాభ్యాం నమః
ఓం శచీ పురంధరాభ్యాం నమః
ఓం అరుంధతీ వశిష్టాభ్యాం నమః
ఓం సీతారామాభ్యాం నమః
ఓం యిష్ట దేవతాభ్యాం నమః
ఓం కుల దేవతా భ్యాం నమః
ఓం కుల గురువే నమః
ఓం మాతా పితరోభ్యాం నమః

ఓం సర్వే భ్యో బ్రాహ్మణే భ్యోం నమః
ఓం సర్వే భ్యో మహాజనే భ్యోం నమః

అక్షింతలు స్వామిపై వేసి మామిడి ఆకులతో నీళ్ళు తీసుకొని గణపతి మీద చల్లి

ఆయం ముహూర్తస్సు ముహూర్తమస్తు
ఆదిత్యాయ సోమాయ మంగళాయ బుధాయచ
గురు శుక్ర శని భ్యశ్చ రాహువే కేతవే నమః

అని నమస్కరించి ప్రాణాయామం చేయవలెను. ఆపై ముక్కు పట్టుకొని మూసి

ఓం భూః ఓం భువః ఓం సువః ఓం మహః
ఓం జనః ఓం తపః ఓం సత్యం
ఓంతత్స సర్వితుర్వరేణ్యం భర్గో దేవస్య
దీమహి ధియో యోన ప్రచోదయాత్

- అన ముక్కు వదిలి

ఓం ఆపో జ్యోతి రసోమృతం - బ్రహ్మ భూర్భువస్సువరోమ్

**ప్రార్ధనా ద్యుతి :**

- యత్ర యోగేశ్వరో క్రిష్ణో, యత్ర పార్థో దనుర్ధర
  తత్రశ్రీ విజయో భూతి - ధ్రువా నీతి మతిర్మమ -
- అనన్యా చింత యంతోమాం - ఏజనా పర్యుపాసతే
  తేషాం నిత్యాభి యుక్తానాం - యోగక్షేమం వహామ్యహమ్
- సర్వదా సర్వ కార్యేషు నాస్తి తేషామ్ మంగళమ్
  యేషాం హృదయస్థో భగవాన్ మంగళాయతనం హరిః
- లాభస్తే షాం, జయస్తే షాం, కుతస్తే షాం పరాభవ
  యేషామిందీవరశ్యామో, హృదయార్ధ జనార్ధనః
- సర్వ మంగళ మాంగళ్యే - శివే సర్వార్ధ సాధికే
  శరణ్యే త్ర్యంబకే దేవీ - నారాయణి నమోస్తుతే



- యస్యర్విరద వక్త్రాద్యః - పారిషద్యాం పరిశ్రితమ్
  విఘ్నం విఘ్నంతి సతతం - విష్వక్సేనం తమాశ్రమేత్
- ఇతి ఘంటానాదం కృత్వా అక్షితాన్ సమర్పయామి
  (ఘంటనాదం తరువాత అక్షింతలు వేయవలెను)

ఆ తరువాత గాయత్రీ మంత్రమును పవిత్రమైన మనస్సుతో ఉచ్ఛరించుచూ సంకల్పము చేయవలెను. యీ విధముగా -

**గాయత్రీ మంత్రము**

ఓం భూర్భువ స్వాహా - తత్సర్వితుర్యరేణ్యమ్
భర్గోదేవస్య ధీమహి ధియో యోనః ప్రచోదయాత్ -
ఓం అపోజ్యోతి రసో మృతం బ్రహ్మ భూర్భువస్సువరోమ్

**సంకల్పము :**

ఓం మమ ఉపాత్త, సమస్త దురిత క్షయ ద్వారా శ్రీ పరమేశ్వరముద్దిశ్య, శ్రీ పరమేశ్వర ప్రీత్యర్ధం, శుభే శోభన ముహూర్తే - శ్రీ మహా విష్ణు రాజ్ఞాయా ప్రవర్త మానస్య ఆద్య బ్రాహ్మణ ద్వితీయ పరార్ధే - శ్వేత వరాహ కల్పే - వైవస్వత మన్వంతరే, కలియుగే, ప్రధమ పాదే, జంబూ ద్వీపే, భరత వర్షే , భరత ఖండే, మేరో ర్దక్షిణ దిగ్భాగే, శ్రీ శైలస్య[1] ........................................, శుభే శోభన గృహే, సమస్త దేవతా బ్రాహ్మణ హరి హర సన్నిధౌ - అస్మిక వర్తమాన వ్యవహారిక చాంద్రమానేన శుభ సంవత్సరే, శుభ ఆయనే, శుభ ఋతౌ, శుభమాసే, శుభ నక్షత్రే ఏవంగుణ విశేషణే విశిష్టాయాం శుభతిధౌ ఆస్మిక వర్తమాన ప్రవర్తమానస్య ........... నామ సంవత్సరే, ఉత్తరాయనే[2], ............ ఋతౌ[3], ........ మాసే[4] - .......పక్షే [5] - ................ వ్యవహారిక శుభవాసరే- శుభ నక్షత్రే, శుభ యోగే, శుభకరణే, ఏవం గుణ విశేషణే విశిష్టాయాం శుభ తిథౌ, శ్రీమాన్ ........................... గోత్రో ద్భవస్య, ధర్మ పత్నీ సమేతస్య ............ నామ ధేయస్య, మమ సకుటుంబ,

---

1. ఏ ప్రాంతములో నివసిస్తుంటే ఆ ప్రాంతము పేరు చెప్పుకోవాలి.
2. జనవరి 15 నుంచి జూలై 14 వరకు ఉత్తరాయణం ఆ తరువాత దక్షిణాయనం
3. ఋతువు పేరు అనుకోవాలి, 4 . తెలుగు నెల చెప్పి, 5. వారము పేరు అమావాస్యకు ముందు అయిన బహుళ పక్షము, పున్నమికి ముందరి భాగము శుక్లపక్షముగా వివరించాలి

సపరివార క్షేమ, స్థైర్య, విజయ, అభయ, ఆయురారోగ్య ఐశ్వర్యాది వృద్యర్థ్యం, ఇష్ట కామ్యాను మనోవాంఛా ఫల సిద్యర్థ్యం, నవ యోగ భరిత జన్మసాఫల్య ఫల సిద్యర్థ్యం, నవ నార సింహ, నవ నాథ సహిత శ్రీ లక్ష్మీ నారాయణ భగవదను గ్రహం ద్వారా లోక కళ్యాణార్ధం - అష్ట సిద్ధి యోగ సిధ్యర్థ్యం. శ్రీ దత్తాత్రేయ అనుగ్రహ కటాక్ష సిద్యర్థ్యం, శ్రీ సాయిబాబా ప్రవక్త ప్రకారేణ, పుత్ర పౌత్రాభివృధ్యర్థ్యం జన్మ సాఫల్య దత్త లక్ష్మీ నవ యోగ వ్రతమహం కరిష్యే - అదౌనిర్విఘ్నేన పరిసమాప్తం శ్రీ గణపతి దేవతా ముద్దిశ్య శ్రీ గణపతి దేవతాప్రీత్యర్థం కల్పోక్త ప్రకారేణ యావచ్ఛక్తి ధ్యానావాహనాది షోడోశోపచార పూజాం కరిష్యే-

(అని కుడి చేయి మధ్య వేలితో నీటిని తాకవలెను)

తదంగ కలిశారాధనం కరిష్యే -

## కలశ పూజ

కలశాన్ గంధ పుష్పాన్ నిక్షిప్తః

మరల ఉదకమును ముట్టుకొని కలశానికి గంధం, కుంకుమ బొట్టు పెట్టి వొక పుష్పము ఆ కలశములో వేసి దానిపై కుడి చేయి నుంచి.

ఓం. - కలశస్య ముఖే విష్ణుః కంఠే రుద్ర సమాశ్రితః
మూలే తత్ర స్థితో బ్రహ్మ మధ్యే మాతృగణాస్మృతాః
కుక్షౌతు సాగరాస్సర్వే సప్తదీపా వసుంధరా
ఋగ్వేదోధయజుర్వేద సామవేదో అధర్వణః
అంగైశ్చ సహితాస్సర్వే కలశాంబు మాశ్రితాః
అని మధ్య వ్రేలుతో ఆ కలిశములోని నీళ్ళలో 'ఓం' కారమును వ్రాయుచూ-
గంగేచ యమునే చైవ గోదావరి సరస్వతి
నర్మదా సింధు కావేరి జలేస్మిన్ సన్నిధిం కురు.
ఆయంతు శ్రీ మహా గణపతి పూజార్థం (మమ అనుకొని)
మమ దురిత క్షయ కారకాః
కలశోదకేన పూజా ద్రవ్యాణి సంప్రోక్ష్యః-
ఇప్పుడు -



కలిశంలోని నీటిని పువ్వుతో తీసి పూజా సామాగ్రిపైనా, తన తలపైనా, ఆహుతులపైనా, దేవతలపైనా చల్లి వారిని పవిత్రం చేయాలి) మరల

దేవా మాత్మాని సంప్రోక్ష్యః అని మరల కుంకుమ పసుపు వినాయకునిపై వేసి పువ్వుతో ఆ కలశజలాన్ని తీసుకొని చల్లి సంప్రోక్షించి నమస్కరించవలెను.

మార్జనము :

అపవిత్రం పవిత్రోవా సర్వావస్థాం గతోపివా యస్మరేత్ పుండరీకాక్షం
స బాహ్యాంభ్యాం తరశ్శుచిః ॥

కాసిని అక్షింతలు, పూలు తీసుకొని పసుపు గణపతిపై వేసి ఆయనను తాకి నమస్కరించ వలయును - ప్రాణ ప్రతిష్ట చేయవలెను.

ఓం మహా గణాధిపతయేనమః
ఏకదంతం శూర్పకర్ణం గజవక్త్రం చతుర్భుజం
పాశాంకుశధరం దేవం ధ్యాయేత్ సిద్ధి వినాయకః
అత్రాగచ్ఛజగ ద్వంద్వ శూరరాజార్చితేశ్వరః
అనాథ నాథ సర్వజ్ఞ గౌరీ పుత్ర సముద్భవ
ప్రాణ ప్రతిష్ట ముహూర్తస్సుముహర్తమస్తు -
తథాస్తు అని ...

తరువాత దిగువ వ్రాసిన విధంగా చదువుతూ పసుపు వినాయకునికి నమస్కరించాలి.

సుముఖశ్చైక దంతశ్చ కపిలో గజకర్ణికః
లంబోదరస్య వికటో విఘ్నరాజో వినాయకః
ధూమకేతుర్గణాధ్యక్షః ఫాల చంద్రో గజాననః
వక్రతుండ శూర్ప కర్ణో హేరంభో స్కంధ పూర్వజః
షోడశైతాని నామాని యః పరేచ్ఛృణుయాదపి
విద్యారంభే వివాహేచ ప్రవేశీ నిర్గమేతధా
సంగ్రామే సర్వ కార్యేషు విఘ్నస్తస్యన జాయతే -

ఓం శ్రీ మహాగణాధిపతయే నమః
ధ్యాయామి - ధ్యానం సమర్పయామి

ఓం శ్రీ మహాగణాధిపతయే నమః

ఆవాహయామి - ఆసనం సమర్పయామి
రత్న ఖచిత సింహసనార్ధం అక్షతాన్ సమర్పయామి

గౌరీ పుత్ర నమస్తేస్తు శంకరస్య ప్రియనందన
గృహాణార్ఘ్యం మయాదత్తం గంధ పుష్పాణి తైర్యుతం

గజవక్త్ర నమస్తేస్తు సర్వాభీష్ట ప్రదాయక
భక్ష్యాపాద్యం మయాదత్తం గృహాణద్విరదానన

అనాధ నాధ సర్వజ్ఞ గీర్వాణ వరపూజిత
గృహాణాచమనం దేవం తుభ్యం దత్తం మాయాప్రభో

ఓం శ్రీ మహాగణాధిపతయే నమః
హస్తయో అర్ఘ్యం సమర్పయామి

ఓం శ్రీ మహాగణాధిపతయే నమః
పాదయో పాద్యం సమర్పయామి

ఓం శ్రీ మహాగణాధిపతయే నమః
ఆచమనీయం సమర్పయామి

ఓం శ్రీ మహాగణాధిపతియే నమః
ఔపచారిక స్నానం సమర్పయామి

ఓం అపోహిష్టామ యోభువః స్థానో ఊర్జేదధాతన మహేరణాయ చక్షసే యోవశ్శివ తమోరసః స్తస్యభాజయతే హనః ఉశతీరి మాతరః తస్మా ఆరంగ మామవో యస్యక్షయాయజిన్వధ అపోజన యధాచనః

ఓం శ్రీ మహాగణాధిపతయే నమః
శుద్ధోదక స్నానం సమర్పయామి

స్నానాంతరం శుద్ధ ఆచమనీయం సమర్పయామి
ఓం శ్రీ మహాగణాధిపతయే నమః

వస్త్రయుగ్మం సమర్పయామి
తద్భావే వస్త్రార్ధం అక్షితాన్ సమర్పయామి



**యజ్ఞోపవీతం**

యజ్ఞోపవీతం పరమంపవిత్రం
ప్రజాపతేర్యస్సహజమ్ పురస్తాత్
ఆయుష్యమగ్ర్యం ప్రతిముంచ శుభ్రం
యజ్ఞోపవీతం బలమస్తు తేజః

ఇక్కడ దూదితో చేసిన యజ్ఞోపవీతమును పసుపు వినాయకునిపైన వేసి గంధంతో బొట్టు పెట్టి అక్షింతలు వేసి నమస్కరించాలి.

ఓం శ్రీ మహాగణాధిపతియే నమః
యజ్ఞోపవీతం సమర్పయామి

గంధద్వారం దురాదర్షాం నిత్య పుష్టాంకరీషిణీమ్
ఈశ్వరీగ్ం సర్వభూతానం త్యామిహోప హ్వాయే శ్రియమ్

ఓం శ్రీ మహా గణాధిపతయేనమ ః
గంధం ధారయామి
(కుంకుమ బొట్టు పెట్టవలెను)

ఆయనేతే పరాయణే దూర్వా రోహంతు పుష్పిణీ
హ్రదాశ్చ పుండరీకాణి సముద్రస్యగృహా ఇమే -

ఓం శ్రీ మహాగణాధిపతియే నమః
హరిద్రా చూర్ణం సమర్పయామి

అలంకరణార్ధం అక్షతాన్ సమర్పయామి, పుష్పై పూజయామి అని - పుష్పములు చేతిలోనికి తీసుకొని ఒక్కొక్క పూవు వేయుచూ

**అధాంగ పూజా**

| | |
|---|---|
| ఓం సుముఖాయ నమః | ఓం లంబోదరయా నమః |
| ఓం ఏకదంతాయ నమః | ఓం వికటాయ నమః |
| ఓం కపిలాయ నమః | ఓం విఘ్నరాజాయ నమః |
| ఓం గజకర్ణాకాయ నమః | ఓం గణాధిపతయే నమః |

ఓం ధూమకేతవే నమః

ఓం గణాధ్యక్షాయ నమః

ఓం ఫాలచంద్రాయ నమః

ఓం గజాననాయ నమః

ఓం వక్రతుండాయ నమః

ఓం శూర్పకర్ణాయ నమః

ఓం హేరంబాయ నమః

ఓం స్కంద పూర్వజాయ నమః

ఓం సర్వసిద్ధి ప్రదాయ కాయ నమః

ఓం శ్రీ మహాగణాధిపతయే నమః

నానా విధ పరిమళ పత్ర పుష్పాణి సమర్పయామి

## నైవేద్యం

ఇక్కడ కొబ్బరికాయ కొట్టి – తాంబూలము (అనగా మూడు తమల పాకులు, వక్క రెండు అరటి పండ్లు, ఒక చిల్లర పైస) సమర్పించి రెండు అగరువత్తులు వెలిగించి –

ఓం శ్రీ మహాగణాధిపతియే నమః

ధూప మాఘ్రాప యామి –

ఓం శ్రీ మహాగణాధిపతియే నమః

దీపం దర్మయామి

భక్త్యాదీపం ప్రయచ్ఛామి – దేవాయ పరమాత్మనే

త్రాహి మాం నరకాత్ ఘోరాత్ దివ్యజ్యోతి ర్నమోస్తుతే –

ఓం శ్రీ మహాగణాధిపతయే నమః సాక్షాత్ దీపం దర్శయామి

అటు తరువాత ఒక చిన్న బెల్లం ముక్కను పసుపు వినాయకుని వద్ద నుంచి దానిపై పువ్వుతో నీళ్ళు చల్లుతూ....

ఓం శ్రీ మహాగణాధిపతయే నమః

గుడ శకల నైవేద్యం సమర్పయామి

ఓం భూర్భువస్సువః ఓం తత్సవితుర్వరేణ్యమ్ భర్గో దేవస్య దీమహి ధియో యోనః ప్రచోదయాత్ ఓం సత్యం త్వర్తేన పరిషం చామి (రాత్రి వేళ ఋతం తత్వేన పరిషంచామి అనవలెను) అమృతమస్తు. అమృతో పస్తరణ మసి –

ఓం ప్రాణాయ స్వాహా –

ఓం అపానాయ స్వాహా –

ఓం వ్యానాయ స్వాహా –



ఓం ఉదానాయ స్వాహా –

ఓం సమానాయ స్వాహా –

ఓం మహాగణాధిపతయే నమః

(అంటూ ఆరుసార్లు చేతితో స్వామికి నివేదనం చేయాలి)

ఆ తరువాత

మధ్యే మధ్యే పానీయం సమర్పయామి

అమృతా పిధానమసి, ఉత్తరోపాశనం సమర్పయామి

హస్తౌ ప్రక్షాళయామి – పాదౌ ప్రక్షాళయామి

శుద్ధ ఆచమనీయం సమర్పయామి – అని ఒక్క నీటి చుక్కను క్రింద విడిచి

పూగీఫలైశ్చ కర్పూరైర్నాగవల్లీ దళైర్యుతమ్

ముక్తా చూర్ణ సమాయుక్తం తాంబూలం ప్రతి గృహ్యతామ్

ఓం శ్రీ మహాగణాధిపతయే నమః

తాంబూలం సమర్పయామి

దేవుని వద్ద వుంచిన తాంబూలముపై పూవుతో ఉదకమును చల్లవలెను. హారతి కర్పూరం వెలిగించి దేవునికి చూపిస్తూ గంట వాయిస్తూ...

వక్రతుండ మహాకాయా కోటి సూర్య సమప్రభా

నిర్విఘ్నం కురుమే దేవా సర్వకార్యేషు సర్వదా

ఓం ఘృతవర్తి సహస్రైశ్చ కర్పూర శకలైస్సదా

నీరాజనం మయాదత్తం గృహేణ వరదోభవ –

ఓం శ్రీ మహాగణాధిపతయే నమః

ఆనందకర్పూరం నీరాజనం సమర్పయామి

అని దేవునికి కుడిచేతితో అద్దుతూ –

సంతతః శ్రీరస్తు, సమస్త సన్మంగళానిభవంతు

నిత్య శ్రీరస్తు, నిత్యమంగళానిభవంతు

ఓం శ్రీ మహాగణాధిపతయే నమః

కర్పూర నీరాజానాంతరం శుద్ధ ఆచమనీయం సమర్పయామి

అని హారతిని కిందపెట్టి వొక చుక్కనీరు వదిలి - మరల అందరికనీ చూపిస్తూ :

ఓం నమః పార్వతీ పతయే హరహర మహాదేవ - శంభో శంకర - అనాలి

**అటుపై మంత్ర పుష్పం**

ఒక పుష్పం రెండు అక్షింతలు తీసుకొని

సముఖశ్చైక దంతశ్చ - కపిలో గజకర్ణికః
లంబోదరశ్చ వికటో విఘ్న రాజో గణాధిపః
ధూమ కేతుర్గణాధ్యక్షః ఫాల చంద్రోగజాననః
వక్రతుండ శూర్ప కర్ణో హేరంబస్కంద పూర్వజః
షోడ శైతాని నా మానియః పఠేత్ శ్రుణు యాదపి -
విద్యారంభే వివాహేచ ప్రవేశ నిర్గమేతథా
సంగ్రామే సర్వకార్యేషు విఘ్నస్తస్యన జాయతే -

ఓం శ్రీ మహాగణాధిపతయే నమః
వేదోక్త దివ్య మంత్ర పుష్పం సమర్పయామి

అని పూలు అక్షింతలు చేతనున్నవి దేవునిపైన వేసి నమస్కరించాలి.

ఆపై మరల పూలు అక్షింతలు తీసుకొని - ఆత్మ ప్రదక్షిణ చేయాలి.

యాని కానిచ పాపాని జన్మాంతర కృతానిచ
తాని తాని ప్రణస్యంతి ప్రదక్షిణం పదే పదే
పాపోహం పాప కర్మాహం పాపాత్మా పాప సంభవః
త్రాహిమాం కృపయాదేవ శరణాగత వత్సల
అన్యథా శరణం నాస్తి త్వమేవం శరణం మమ
తస్మాత్ కారుణ్య భావేన రక్షరక్ష గణాధిప

ఓం శ్రీ మహాగణాధిపతయే నమః
ఆత్మ ప్రదక్షిణ నమస్కారం సమర్పయామి

మరల పుష్పాలు అక్షింతలు చేతలో వున్నవి దేముని పైన వేయవలెను.

ఆ తరువాత మరల రెండు అక్షింతలు చేతిలో తీసుకొని భార్య చేతితో అందులో నీరు పోయించుకొని -



యస్యస్మృత్యాచనామోక్త్యాతపః పూజక్రియాదిషు
న్యూనం సంపూర్ణతాంయాతి సద్యో వందే గణాధిపమ్
మంత్ర హీనం క్రియా హీనం భక్తి హీనం గణాధిప -
యత్పూంజితం మయా దేవ పరిపూర్ణం తదస్తుతే -
అనయా ధ్యానా వాహవనాది షోడశోపచార పూజాంచ కరిష్యే
భగవాన్ సర్వాత్మక :

సర్వం శ్రీ మహాగణాధిపతిసుప్రీత, సుప్రసన్నో వరదోభూత్వా - ఉత్తరే, శుభ కర్మణ్య విఘ్నమస్తితో భవంతో బ్రువంతు -

శ్రీ మహాగణాధిపతి దేవతా ప్రసాదం శిరసా గృహ్ణామి (దేముని వద్ద నున్న పుష్పము తీసుకొని, శిరస్సున ధరించి పూజాక్షింతలు తీసుకొని కళ్ళకద్దుకొని శిరస్సున వేసుకొనవలయును.)

ఆ తరువాత

పసుపు వినాయకుడు వున్న తమల పాకును ఎత్తి కదిలించి పెట్టి -

యజ్ఞేన యజ్ఞ మయజంత దేవా తాని ధర్మాని ప్రధమాన్యాసన్ - తేహనా కం మహిమానస్యచంతే యత్ర పూర్వే సాధ్యాస్సంతి దేవా :

ఓం శ్రీ మహా గణాధిపతియే నమః
యధాస్థాన ముద్వాస యామి
శుభే శోభనార్థే త్వరితం పునరాగమానా యచ

ఓం తత్పురాషాయ విద్మహే వక్రతుండాయ దీమహి
తన్నోదంతి ప్రచోదయాత్
అపరాధం సహస్రాణి క్రియంతే అహర్నిశం
మయాదా సోయ మిత్య హం మత్వా -
క్షమస్య గణనాయక - క్షమస్య గణనాయక -
హరిం ఓం తత్సత్ -

ఇతి విఘ్నేశ్వర పూజాక్రియ సమాప్తః
సర్వ శ్రీ సచ్చినాంద మూర్తి
సద్గురు సాయినాధార్పణమస్తు

# జన్మసాఫల్య వ్రతము

## (దత్తలక్ష్మీ నవ యోగ వ్రతము)

ద్వితీయ భాగము

మండప పూజ

ముందుగా రంగ వల్లులతో అమర్చిన వొక పెద్ద పీఠమును ఏర్పాటు గావించుకొని దానిపై "కలిశములను వాటిపై" కొబ్బరి కాయలను చక్కగా అలంకరించి వాటిలో రెండు మాత్రము పెద్దవిగా చేసి వొకటి దత్తునికి రెండవది అనఘా దేవికి (అనగా లక్ష్మిదేవికి) ఏర్పాటు చేసి అదే విధముగా అలంకరించవలెను. ఎందువలెననగా - శ్రీమన్నారాయణుడు అలంకార ప్రియుడు - ఇది యోగ సమానమైనది - భోగ యుక్తమైనది. మిగలిన 9 కలశాలలో నవనార సింహులను, నవనాధులను, అష్టసిద్దులను ఆహ్వానించి అలంకరణ గావించుకొని వుండవలెను.

విఘ్నేశ్వర పూజ అయినంతనే - మరల కేశవ నామాలు చెప్పుకొనవలెను. భార్యాభర్తలు జంటలుగా ఎంత మందైనా కూర్చోవచ్చును.

**ఆచమనం**

ప్రధమముగా ఉద్దరిణెతో పంచ పాత్రలో నీరు తీసుకొని మూడుసార్లు తాగుతూ-

ఓం కేశవాయ స్వాహా -
ఓం నారాయణా స్వాహా
ఓం మాధవాయ స్వాహా
ఓం గోవిందాయా నమః
ఓం విష్ణవే నమః
ఓం మధుసూదనాయనామః
ఓం త్రివిక్రమాయ నమః
ఓం వామనాయ నమః
ఓం శ్రీధరాయ నమః
ఓం హృషీ కేశాయ నమః
ఓం పద్మనాభాయ నమః
ఓం దామోదరాయ నమః
ఓం సంర్షణాయ నమః
ఓం వాసుదేవాయ నమః
ఓం ప్రద్యుమ్నయా నమః
ఓం అనిరుద్దాయ నమః
ఓం పురుషోత్తమాయ నమః
ఓం అధోక్షజాయ నమః
ఓం నారసింహాయ నమః
ఓం అచ్యుతాయ నమః
ఓం జనార్ధనాయ నమః
ఓం ఉపేంద్రయ నమః
ఓం హరయే నమః
ఓం శ్రీ కృష్ణాయ నమః
ఓం శ్రీ కృష్ణ పరబ్రహ్మణే నమః



**సంకల్పం**

**గాయత్రీ మంత్రం :**

ఓం భూర్భువ స్వాహా తత్సర్వితుర్య రేణ్యమ్
భర్గో దేవస్య ధీమహే ధియో యోనః ప్రచోదయాంత్

ఓం అపోజ్యోతి రసోమృతమ్ బ్రహ్మ భూర్భువ స్సువరోరుహమ్ -

**ఓం శుభమతి శుభమ్**

మమ ఉపాత్త సమస్త దురిత క్షయ ద్వారా శ్రీ పరమేశ్వర ప్రీత్యర్థం, శుభేశోభన ముహూర్తే శ్రీ మహా విష్ణో రాజ్ఞాయా ప్రవర్త మానస్య, అద్య బ్రాహ్మణ ద్వితీయ పరార్థే శ్వేత వరాహకల్పే, వైవస్వత మన్వంతరే, కలియుగే ప్రధమ పాదే జంబూద్వీపే భరత వర్షే, భరత ఖండే, మేరో ర్దక్షిణ దిగ్భాగే శ్రీ శైలస్య ........... ప్రదేశే - అస్మిన్ వర్తమాన వ్యావహారిక చాంద్రమానేన శుభ అయనౌ, శుభ ఋతౌ, శుభ పక్షే, శుభ మాసే, శుభ నక్షత్ర ఏవంగుణ విశేషణే విశిష్టాయం శుభ తిథౌ ఆస్మిన్ వర్తమాన వ్యావహారిక చాంద్రమానేన ........... సంవత్సరే ..........ఆయనే .........ఋతౌ ................ మాసే ................ పక్షే ............ శుభ వాసరే ........... నక్షత్రే శుభయోగే - ఏవంగుణ విశేషణే విశిష్టాయాం - శుభతిథౌ ............... ............... గోత్రో ద్భవస్య ........... నామధేయశ్య ధర్మ పత్నీ సమేతస్య - మమ సహ కుటుంబానాం క్షేమ, స్థైర్య - విజయ - ఆయురారోగ్య - ఐశ్వర్యాభివృద్దర్థ్యం, ధర్మార్ధ కామ మోక్ష చతుర్విధ ఫల పురుషార్ధ సిద్ధ్యర్థం, పుత్ర పౌత్రాభి వృద్ధ్యర్థం సకలవిధ మనో వాంఛా ఫల సిద్ధ్యర్థం, నవ యోగ భరిత జన్మ సాఫల్య ఫల సిద్ధ్యర్థం, నవనార సింహ, నవనాధ సహిత శ్రీ లక్ష్మీ నారాయణ భగవదనుగ్రహం ద్వారా లోక కళ్యాణార్ధం, అష్ట సిద్ధి మహిమానివ్వత శ్రీదత్తాత్రేయ అనుగ్రహ కటాక్ష సిద్యర్థం - శ్రీ సాయిబాబా ప్రవక్త ప్రకారేణ జన్మ సాఫల్య వ్రత నామకః శ్రీ దత్తలక్ష్మీ నవ యోగ వ్రత మహం కరిష్యే -

అని కుడి చేయి వేలుతో నీళ్ళని స్పృజించాలి.

ఆ తరువాత -

## సంకల్పం

ఆ తరువాత పూవులు అక్షింతలు చేత బట్టుకొని వేస్తూ -

దత్తాత్రేయం మహాత్మానం వరదం భక్త వత్సలం
ప్రసన్నార్తి హరం వందే స్మర్తుగామి సనోవతు -

శ్రీ దత్తాత్రేయం - ఆవాహయామి
స్థాపయం పూజాయామి

మాలా కుండీచ, డమరుం శూలం, శంఖ సుదర్శనం
ప్రధానం భక్తవరదం దత్తాత్రేయం నమామ్యహమ్

ధ్యాయామి - ధ్యానం సమర్పయామి

లక్ష్మీం క్షీర సముద్ర రాజ తనయాం శ్రీరంగం ధామేశ్వరం
దాసీ భూత సమస్త దేవ వనితాం లోకైక దీపాంకురాం -
శ్రీ మన్మంథ కటాక్ష లబ్ద విభవ బ్రహ్మేంద్ర గంగాధరం -
త్వాంత్రైలోక్య కుటుంబీనీం సరసిజాం వందే - ముకుంద ప్రియాం

శ్రీ మహాలక్ష్మీ దేవ్యేయ నమః
ఆవాహయామి - స్థాపయం పూజాయమి

మహాలక్ష్మీ చవిద్మహే విష్ణు పత్నీ చ ధీమహి
తన్నో లక్ష్మీ ప్రచోదయాత్
ధ్యాయామి - ధ్యానం సమర్పయామి

జ్వాలా అహోబల మాలోల క్రోడ కారంజ భార్గవః
యోగానందచ్ఛత్ర వట పావనానవమూర్తయ
నవనారసింహ దేవానాం రూపమావాహయామి-స్థాపయం పూజయామి

ఉగ్రం వీరం మహావిష్ణుం జ్వలంతం సర్వతోముఖం
నృసింహ భీషణం భద్రం మృత్యు మృత్యుం సమామ్యహమ్
నవనరాసింహ దేవోభ్యో నమః
ధ్యాయామి - ధ్యానం సమర్పయామి



గోరక్ష జలంధార చర్పటాశ్చ
అడ్భాంగ కానీఫ మశ్చేందరాధ్యాః
చౌరంగీ రేవాణక భర్త్రి సంజ్ఞా
భూమ్యాం బభూవుః నవనాథ సిద్ధా -

నవ యోగ సిద్ధిః కరణ నవనాథ సిద్ధాన్
ఆవాహయామి స్థాపయం పూజాయామి

ధర్మే ప్రీతిం సన్మతిందేన
భక్తిం సత్యం ప్రాప్తిందేహి భూత్తంచ ముక్తం
భావా సక్తించ అఖిలానంద మూర్తే
ఘోరత్కష్టా దుర్భరాస్మాన్నమస్తే -

నవనాథ సిద్ధావధూతోభ్యోంనమః
ధ్యాయామి-ధ్యానం సమర్పయామి

అణిమాం మహిమా చైవ గరిమాం లఘిమాం తథా
ప్రాప్తి ప్రాకామ్యా మీ శత్వ వశత్వంచాష్టసిద్ధయా
అష్టసిద్ధి అనుకరణ దేవతోభ్యోంనమః
ఆవాహయామి స్థాపయం పూజాయామి

అరుణాం కరుణా తరంగితాక్షీం
ధృత పాశాంకుశ పుష్ప బాణచాపామ్
అణిమాదిభిరా వృతాం మయూఖై
రహ మిత్యేవ విభావయే మహేశిమ్-
ధ్యాయామి ధ్యానం సమర్పయామి

మౌక్తికైః పుష్పరాగైశ్చ నానా రత్నై ర్విరాజితం
రత్నసింహాసంన చారు ప్రీత్యర్థం ప్రతి గృహ్యతాం
కలశ స్థితే సర్వదేవతానాం ఋషిభ్యోం నమః
ఆవాహయామి, నవరత్న ఖచిత సింహాసనం సమర్పయామి

అని పూవులు, అక్షింతలు తీసుకొని అన్ని కలశాల మీద వేసి నమస్కరించి ఆపై

గురుబ్రహ్మ గురువిష్ణు గురుదేవో మహేశ్వరః
గురుసాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీగురవే నమః

ఓం – అసునతే పునరస్మాస్సు చక్షుః
పునః ప్రాణ మిహానో దేహి భోగమ్
జోక్పశ్యేషు సూర్య ముచ్చరంత
మనుమతే మృడయాన స్వస్తిః

అమృతం వై ప్రాణా అమృతమాపః
ప్రాణానేన యథుస్థాన ముపహ్వాయతే

స్వామిన్ సర్వ జగన్నాథ యావత్వం జానసావకమ్
తావత్వం ప్రతిభావేన కలశేన సన్నిధిం కురుః

ఆవాహిత సర్వ దేవతా సహిత ఋషిభ్యో నమః

సాంగం, సాయుధం, సవాహనం, సశక్తిం
సపత్నీ పుత్ర పరివార సమేతం ప్రాణ ప్రతిష్టాపనం సహజః పురస్తాత్–
స్థిరో భవ – వరదోభవ – సుప్రసన్నో భవ –

ఓం సర్వ మంగళ మాంగళ్యే శివే సర్వార్థ సాధికే
శరణ్యే త్రయంబకే దేవీ నారాయణి నమోస్తుతే –
ప్రాణ ప్రతిష్టాపన సుముహూర్త ముహూర్తమస్తు

(అక్షింతలు తీసుకొని కలిశాల మీద చల్లేది)

భౌగోళిక శారీరక అంతర్లీలా వినోద
సర్వ దేవతా రూప, సర్వాభీష్ట ప్రదాయక
భక్త్యా పాద్యం మయాదత్తం గృహాణాం విశ్వరూపః

ఆవాహిత సర్వదేవతా సహిత ఋషేభ్యో నమః
పాదయో పాద్యం సమర్పయామి



ఆపః పునంతు పృథ్వీ పృథ్వీ పూతా పునాపమాం
పునంతు బ్రహ్మణ స్పతి – బ్రహ్మ పూతాపునాతుమాం –

ఆవాహిత సర్వ దేవతా సహిత ఋషేభ్యో నమః
హస్తాయోరర్ఘ్యం సమర్పయామి

అనానాథ సర్వజ్ఞ నవనాథ స్వరూపః
లక్ష్మీ నారాయణ దేవతా తుభ్యం దత్తం మయా ప్రభో
ముఖౌ ఆచమనీయం సమర్పయామి

దధిక్షీర సమాయుక్తం మధ్వా జ్యేన సమన్వితం
మధుపర్కం గృహాణేదం దత్తాత్రేయం నమోస్తుతే

ఆవాహిత దేవతాసహిత ఋషేభ్యో నమః
మధు పర్కం సమర్పయామి
లక్ష్మీ నారాయణాభ్యోంనమః స్నానం స్నపయామి

పయోదధి గృహో పేతం శర్కరా మధు సంయుతం
పంచామృత స్నానమిదం గృహాణ కమలాలయే –
పుణ్య తీర్ధ సహిత పంచామృత స్నానం సమర్పయామి

## వస్త్రం

పీతాంబరద్వయం చారు దేవయోగ్యంచ మంగళమ్
శుభవ్రతం గృహాత్యం మయాదేవ నమోస్తుతే ॥
ఆవాహిత సర్వేభ్యో ఋషేభ్యో మహాదేవోభ్యోంనమః
వస్త్ర యుగ్మం సమర్పయామి

## యజ్ఞోపవీతం

రాజితం బ్రహ్మ సూత్రంచ కాంచనం చోత్త రీయకం
గృహాణ దేవ సర్వజ్ఞ భక్తానా మిష్టదాయకం

ఆవాహిత సర్వ దేవేభ్యో నమః
యజ్ఞోపవీతం సమర్పయామి

## గంధం

చందనాగరు కర్పూర కస్తూరి కుంకుమాం కితం
విలేపనం సుర శ్రేష్ఠ ప్రీత్యర్థం ప్రతిగృహ్యతాం -
ఆవాహిత సర్వ దేవతా ఋషేభ్యో నమః
గంధం ధార యామి

## అలంకారం

అక్షతాన్ ధవళాన్ దివ్యాన్ శాలీయాన్ తండులాం శుభాన్
గృహాణ పరమానందం దత్తాత్రేయా నమోస్తుతే
ఆవాహిత సర్వ దేవతా సహిత ఋషేభ్యో నమః
అలంకారణార్ధం అక్షితాన్ సమర్పయామి
పుష్పాన్ పూజయామి

అథాష్టోత్తర శతనామ పూజ (ఆయాదేవతల శతనామవళితో పూజ చేయవలెను)

1. దత్తాత్రేయ అష్టోత్తరము
2. లక్ష్మీదేవి అష్టోత్తరము
3. లక్ష్మీ నృసింహ అష్టోత్తరము
4. షిర్డీసాయి అష్టోత్తరము
5. నవనాధ అష్టోత్తరము
6. అష్ట సిద్ధి అష్టోత్తరము



## 1. శ్రీ దత్తాత్రేయాష్టోత్తర శత నామావళి

(ప్రతి నామమునకు ముందు 'ఓం'ను చివర 'నమః' చేర్చవలెను)

ఓం శ్రీ దత్తాయ నమః
దేవ దత్తాయ
బ్రహ్మదత్తాయ
విష్ణుదత్తాయ
శివదత్తాయ
అత్రిదత్తాయ
ఆత్రేయాయ
అత్రివరదాయ
అనసూయనే
అనసూయాసూనవే 10
అవధూతాయ
ధర్మాయ
ధర్మపరాయణాయ
ధర్మపతయే
సిద్ధాయ
సిద్ధిదాయ
సిద్ధిపతయే
సిద్ధసేవితాయ
గురవే
గురుగమ్యాయ 20
గురోర్గురుతరాయ
గరిష్ఠాయ
వరిష్ఠాయ
మహేష్ఠాయ
మహాత్మనే
యోగాయ
యోగగమ్యాయ
యోగాదేశకరాయ
యోగపతయే
యోగీశాయ
యోగాధీశాయ
యోగపరాయణాయ
యోగధ్యేయాంఘ్రిపంకజాయ
దిగంబరాయ
పీతాంబరాయ
శ్వేతాంబరాయ
చిత్రాంబరాయ
బాలాయ
బాలవీర్యాయ 40
కుమారాయ
కిశోరాయ
కందర్ప మోహనాయ
అర్ధాంగాలింగితాంగనాయ
సురాగాయ
విరాగాయ
వీతరాగాయ
అమృతవర్షిణే
ఉగ్రాయ
అనుగ్రహరూపాయ 50
స్థవిరాయ
స్థవీయసే
శాంతాయ
అఘోరాయ
గూఢాయ
ఊర్ధ్వరేతసే
ఏకవర్తాయ
అనేకవక్త్రాయ
ద్వినేత్రాయ 60
ద్విభుజాయ
షడ్భుజాయ
అక్షమాలినే
కమండల ధారిణే
శూలినే
శంఖినే
గదినే
ఢమరుధారిణే
మునయే
మౌనినే 70
శ్రీనిరూపాయ
స్వరూపాయ
సహస్రశిరసే
సహస్రాక్షాయ
సహస్రబాహవే
సహస్రాయుధాయ
సహస్రపాదాయ
సహస్రపద్మార్చితాయ
పద్మహస్తాయ
పద్మపాదాయ 80
పద్మనాభాయ
పద్మమాలినే
పద్మగర్భారుణాక్షాయ
పద్మకింజల్కవర్చసే
జ్ఞానినే
జ్ఞానగమ్యాయ
జ్ఞానవిజ్ఞాన మూర్తయే
ధ్యానినే
ధ్యాననిష్ఠాయ
ధ్యానస్థిమితమూర్తయే 90
ధూళిధూసరితాంగాయ
చందనలిప్తమూర్తయే
భస్మోద్ధూళితదేహాయ
దివ్యగంధానులేపినే
ప్రసన్నాయ
ప్రమత్తాయ
ప్రకృష్టార్థప్రదాయ
అష్టైశ్వర్యప్రదాయ
వరదాయ
వరీయసే 100
బ్రహ్మణే
బ్రహ్మరూపాయ
విష్ణవే
విశ్వరూపిణే
శంకరాయ
ఆత్మనే
అంతరాత్మనే
పరమాత్మనే 108

## 2. శ్రీ లక్ష్మీ అష్టోత్తర శత నామావళి

(ప్రతి నామమునకు ముందు 'ఓం'ను చివర 'నమః' చేర్చవలెను)

ఓం ప్రకృత్యై నమః
వికృత్యై
విద్యాయై
సర్వభూతపితప్రదాయై
శ్రద్ధాయై
విభూత్యై
సురభ్యై
పరమాత్మికాయై
వాచ్యై
పద్మాలయాయై 10
పద్మాయై
శుచ్యై
స్వాహాయై
స్వధాయై
సుధాయై
ధన్యాయై
హిరణ్మయై
లక్ష్మ్యై
నిత్యపుష్టాయై
విభావర్యై 20
అదిత్యై
దిత్యై
దీప్తాయై
వసుదాయై
వసుధారిణ్యై
కమలాయై
కాంతయై
కామాక్ష్యై
క్రోధసంబవాయై
అనుగ్రహప్రదాయై 30
బుద్ధ్యై
అనఘాయై
హరివల్లభాయై
అశోకాయై
అమృతాయై
దీప్తాయై
లోకశోకవినాశిన్యై
ధర్మనిలయాయై
కరుణాయై
లోకమాత్రే 40
పద్మప్రియాయై
పద్మహస్తాయై
పద్మాక్ష్యై
పద్మసుందర్యై
పద్మోద్భవాయై
పద్మముఖ్యై
పద్మనాభప్రియాయై
రమాయై
పద్మమాలాదరాయై
దేవ్యై 50
పద్మిన్యై
పద్మగంధిన్యై
పుణ్యగంధాయై
సుప్రసన్నాయై
ప్రసాదాభిముఖ్యై
ప్రభాయై
చంద్రవదనాయై
చంద్రాయై
చంద్రసహోదర్యై
చతుర్భుజాయై 60
చంద్రరూపాయై
ఇందిరాయై
ఇందుశీతలాయై
ఆహ్లోదజనన్యై
పుష్ట్యై
శివాయై
శివకర్యై
సత్యై
విమలాయై
విశ్వజనన్యై
పుష్ట్యై
దారిద్రనాశిన్యై
ప్రీతి పుష్కరిణ్యై
శాంతాయై
శుక్లమాల్యాంబరాయై
శ్రీయై
భాస్కర్యై
బిల్వనిలయాయై
వరారోహాయై
యశస్విన్యై 80
వసుంధరాయై
ఉదారంగాయై
హరిణ్యై
హేమమాలిన్యై
ధనధాన్యకర్యై
సిద్ధ్యై
స్రైణసౌమ్యాయై
శుభప్రదాయై
నృపవేశ్మగతానందాయై
వరలక్ష్మ్యై 90
వసుప్రదాయై
శుభాయై
హిరణ్యప్రాకారాయై
సముద్రతనయాయై
జయాయై
మంగళాదేవ్యై
విష్ణువక్షస్థలస్థితాయై
విష్ణుపత్న్యై
ప్రసన్నాక్ష్యై
నారాయణసమాశ్రితాయై 100
దారిద్ర్యధ్వంసిన్యై
దేవ్యై
సర్వోపద్రవవారిణ్యై
నవదుర్గాయై
మహాకాళ్యై
బ్రహ్మవిష్ణు శివాత్మికాయై
త్రికాలజ్ఞాన సంపన్నాయై
భువనేశ్వర్యై 108



## 3. శ్రీ లక్ష్మీ నరసింహాష్టోత్తర శత నామావళి

(ప్రతి నామమునకు ముందు 'ఓం'ను చివర 'నమః' చేర్చవలెను)

ఓం నారసింహాయ నమః
మహాసింహాయ
దివ్య సింహాయ
మహాబలాయ
ఉగ్రసింహాయే
మహాదేవాయ
స్తంభజాయ
ఉగ్రలోచనాయ
రౌద్రాయ
సర్వాద్భుతాయ 10
శ్రీమతే
యోగానందాయ
త్రివిక్రమాయ
హరయే
కోలాహలాయ
చక్రిణే
విజయాయ
జయవర్ధనాయ
పంచననాయ
పరబ్రహ్మణే 20
అఘోరాయ
ఘోరవిక్రమాయ
జ్వలన్ముఖాయ
మహాజ్వాలాయ
జ్వాలామాలినే
మహాప్రభవే
విటలాక్షాయ
సహస్రాక్షాయ
దుర్నిరీక్షాయ
ప్రతాపనాయ 30
మహాదంష్ట్రాయుధాయ
ప్రాజ్ఞాయ
చండకోపివే
సదాశివాయ
హిరణ్యకశిపు ధ్వంసినే
దైత్యదానవభంజనాయ
గుణభద్రాయ
మహాభద్రాయ
బలభద్రకాయ
సుభద్రకాయ 40
కరాళాయ
వికరాళాయ
వికర్త్రే
సర్వకర్తృకాయ
శింశుమారాయ
త్రిలోకాత్మనే
ఈశాయ
సర్వేశ్వారాయ
విభవే
భైరవాడంబరాయ 50
దివ్యాయ
అచ్యుతాయ
కవయే
మాధవాయ
అథోక్షజాయ
అక్షరాయ
శర్వాయ
వనమాలినే
వరప్రదాయ
విశ్వంభరాయ 60
అద్భుతాయ
భవ్యాయ
శ్రీవిష్ణవే
పురుషోత్తమాయ
అనఘాస్త్రాయ
నఖాస్త్రాయ
సూర్యజ్యోతిషే
సురేశ్వరాయ
సహస్రబాహవే
సర్వజ్ఞాయ 70
సర్వసిద్ధిప్రదాయకాయ
వజ్రదంష్ట్రాయ
వజ్రనఖాయ
మహానందాయ
పరంతపాయ
సర్వమంత్రైకరూపాయ
సర్వయంత్రవిదారకాయ
సర్వతంత్రాత్మకాయ
అవ్యక్తాయ
సువ్యక్తాయ 80
భక్తవత్సలాయ
వైశాఖ శుక్లభూతోత్థాయ
శరనాగతవత్సలాయ
ఉదారకీర్తయే
పుణ్యాత్మనే
దండవిక్రమాయ
వేదత్రయప్రపూజ్యాయ
భగవతే
పరమేశ్వరాయ
శ్రీవత్సాంకాయ 90
శ్రీనివాసాయ
జగద్వ్యాపియే
జగన్మయాయ
జగత్పాలాయ
జగన్నాథాయ
మహాకాయాయ
ద్విరూపభృతే
పరమాత్మనే
పరంజ్యోతిషే
నిరుణాయ 100
నృకేసరిణే
పరతత్త్వాయ
పరంధామ్నే
సచ్చిదానందవిగ్రహాయ
లక్ష్మీనృసింహాయ
సర్వాత్మనే
ధీరాయ
ప్రహ్లాదపాలకాయ 108
శ్రీ లక్ష్మి నరసింహాయ
యాదగిరి నరసింహాయ 110

## 4. శ్రీ షిర్డీ సాయి అష్టోత్తర శత నామావళి

(ప్రతి నామమునకు ముందు 'ఓం'ను చివర 'నమః' చేర్చవలెను)

ఓం ఐం హ్రీం శ్రీం క్లీం
సాయినాథాయ నమః
లక్ష్మినారాయణ
శ్రీశివరామకృష్ణమారుత్యాది రూపాయ
శేషశాయినే
గోదావరీ తటశిరిడీవాసినే
భక్తహృదాలయాయ
సర్వహృద్వాసినే
భూతావాసాయ
భూతభవిష్యద్భావవర్జితాయ
కాలాతీతాయ 10
కాలాయ
కాలకాలాయ
కాలదర్ప దమనాయ
మృత్యుంజయాయ
అమర్త్యాయ
మర్త్యాభయప్రదాయ
జీవధారాయ
సర్వాధారాయ
భక్తావనప్రతిజ్ఞాయ 20
అన్నవస్త్రదాయ
ఆరోగ్యక్షేమదాయ
ధనమాంగల్యదాయ
బుద్ధిసిద్ధాదాయ
పుత్రమిత్రకళత్రబంధుదాయ
యోగక్షేమవహాయ
ఆపద్బాంధవాయ
మార్గబంధవే
భుక్తిముక్తిస్వర్గాపవర్గదాయ
ప్రియాయ 30
ప్రీతివర్ధనాయ
అంతర్యామినే
సచ్చిదాత్మనే
ఆనందదాయ
పరమేశ్వరాయ
పరబ్రహ్మణే
పరమాత్మనే
జ్ఞానస్వరూపిణే
జగతఃపిత్రే
భక్తానాంమాతృదాతృ
పితామహాయ 40
భక్తాభయప్రదాయ
భక్తపరాధీనాయ
భక్తానుగ్రహకాతరాయ
శరణాగతవత్సలాయ
భక్తిశక్తిప్రదాయ
జ్ఞానవైరాగ్యదాయ
ప్రేమప్రదాయ
సంశయహృదయ దౌర్బల్య
పాపకర్మవాసనాక్షయకరాయ
హృదయగ్రంధిభేదకాయ
కర్మధ్వంసినే 50
శుద్ధసత్వస్థితాయ
గుణాతీతగుణాత్మనే
అనంతకళ్యాణగుణాయ
అమితపరాక్రమాయ
జయినే
దుర్ధర్షాక్షోభ్యాయ
అపరాజితాయ
త్రిలోకేషుఅవిఘాతగతయే
అశక్యరహితాయ
సర్వశక్తిమూర్తయే 60
సురూపసుందరాయ
సులోచనాయ
మహారూపవిశ్వమూర్తయే
అరూపవ్యక్తాయ
చింత్యాయ
సూక్ష్మాయ
సర్వాంతర్యామినే
మనోవాగతీతాయ
ప్రేమమూర్తయే
సులభదుర్లభాయ 70
అసహాయసహాయాయ
అనాధనాథయే
సర్వభారభృతే
అకర్మానేకకర్మానుకర్మిణే
పుణ్యశ్రవణకీర్తనాయ
తీర్థాయ
వాసుదేవాయ
సంతాంగతయే
సత్పరాయణాయ
లోకనాథాయ 80
పావనానఘాయ
అమృతాంశువే
భాస్కరప్రభాయ
బ్రహ్మచర్యతశ్చర్యాది
సువ్రతాయ
సత్యధర్మపరాయణాయ
సిద్ధేశ్వరాయ
సిద్ధసంకల్పాయ
యోగేశ్వరాయ
భగవతే
భక్తవశ్యాయ 90
సత్పురుషాయ
పురుషోత్తమాయ
సత్యతత్త్వబోధకాయ
కామాదిషడ్వైరధ్వంసినే
అభేదానందానుభవప్రదాయ
సర్వమతసమ్మతాయ
శ్రీదక్షిణామూర్తయే
శ్రీవేంకటేశరమణాయ
అద్భుతానందచర్యాయ
ప్రసన్నార్తిహరాయ 100
సంసారసర్వదుఃఖక్షయ
కారకాయ
సర్వవిత్సర్వతోముఖాయ
సర్వాంతర్బహిస్థితాయ
సర్వమంగళకరాయ
సర్వాభీష్టప్రదాయ
సమర్థసన్మార్గస్థాపనాయ
సచ్చిదానందస్వరూపాయ
శ్రీసమర్థసద్గురు
సాయినాథాయ నమః



## 5. నవనాధ అష్టోత్తర శత నామావళి

(ప్రతి నామమునకు ముందు 'ఓం'ను చివర 'నమః' చేర్చవలెను)

ఓం గోరకనాథాయనమః
జాలంధరాయ
చర్పటాయ
అద్భంగాయ
కానీఫాయ
మశ్చేంద్రాయ
చౌరంగేమాయ
రేవాణకాయ
భర్త్రేసంజ్ఞాయ
రవఘాతయ
అచ్యుత ప్రియా
అద్భుతాయ
ఆశ్చర్య చకితాయ
దష్మాయ
ప్రీతాయ
సన్మతి గేయాయ
భక్తాయ
సత్యాయ
ప్రాప్యాయ
ముక్తాయ
సూక్తాయ
సూక్తి వందిదాయ
కాలాయ
కాలానుచరణాయ
కర్మధర్మాయ
కర్మ వరిష్మాయ
భవాతు
భవ్యాయ
భూరిమతే
భూమ్యాయ
అంతరిక్షాయ
అంతరిక్ష విలాసాయ
ఆనంగాయ
అభంగాయ
అభయానందమూర్తాయ
అంతర్జనితాయ
ఈశ్వరాంశాయ
అఖిలానంద మూర్తే
ఘోర తృష్టాద్ధూరాయ
లోకకళ్యాణకారకాయ
సాదుజనితాయ
సాధు రూపాయ
స్వాంతాయ
సమతాయ
సద్గుణ కారకాయ
సకల సమృద్ధి కారకాయ
నవ్యాయ
ప్రధమాయ
కృష్ణాంశాయ
యజ్ఞ పురుషయే
యజ్ఞాయ
విశ్వతారకాయ
భూతాయ
భూతాత్మయ
పూతాత్మాయ
పరమాగతిదే యాయ
అవ్యక్తాయ
సాక్షేయ
యోగ పురుషాయ
సంభావాయ
ప్రభవాయ
అవధీనాధాయ
విధాత రూపాయ
ప్రభూతాయ
ప్రజాభవాయ
సర్వధర్మాయ
సర్వయోగాయ
సమ్మతాయ
సిద్ధ్యై
సాద్ధ్యై
అమోఘాయ
వసురూపాయ
విశ్వరూపాయ
మహాతపాయ
వేద రూపాయ
వేదాంగాయ
నవ రూపాయ
సంగ్రహాయ
అజోయాత్మాయ
సమస్తరూపాయ
గురునాధాయ
సహస్రాయ
నివృత్తాత్మాయ
సిద్ధి సంకల్పాయ
ప్రకాశాత్మాయ
వర్ధమానాయ
వాయురూపాయ
వహ్ని తేజాయ
పురంధరాయ
హవిర్హరియాయ
సర్వలక్షణాయ
కారణాయ
కరుణాయ
వ్యవస్థ రూపాయ
పరార్థాయ
విస్తారాయ
సవర్ణాయ
ప్రమాణాయ
సర్వధర్మాయ
శరీర భూతాయ
సత్య సంధాయ
స్వభావాయ
మహర్షే
గుప్తాయ
గురు రూపాయ
అమృతాయ
అనేక మూర్త్యే

## 6. అష్టసిద్ధి దేవతా అష్టోత్తర శత నామావళి

(ప్రతి నామమునకు ముందు 'ఓం'ను చివర 'నమః' చేర్చవలెను)

ఓం ఐం హ్రీం శ్రీం క్లీం
అణిమాయై
మహిమాయై
గరిమాయై
లఘిమాయై
ప్రాప్త్యై
ప్రాకామ్యాయై
ఈశత్వమాయై
వశత్వమాయై
అరుణాయై
కరుణాయై
తరంగణీయై
ధతాయై
పాశాంకుశాయై
పుష్టై
మయూఖై
మహేశ్వరై
మౌక్తికై
పుష్పరాగై
రత్నై
మరకతై
మాణిక్యాయ
ముక్తై
మాలాయై
సరసిజనినయనే
సర్వత్రై
శోభనై
కారణవశే
పరదేవత్యై
శోభనాయై
పీఠికాయై
మణిబద్ధాయై
శరీరిణై
పరమాత్మకాయై
భావ్యై
భవ్యై
విహారయై
ఉల్లాసముఖయై

పతివ్రతాహితాయై
సమరూపై
సవితాకై
మనోహరాయై
త్రిభువనై
ఈప్సితాయై
ఈశ్వరై
వారిరాశియై
వహ్నిమండలాయై
గగన విహారిణై
ముఖదాహాయై
పయోధరై
సురసుందరై
కారణాధిపతై
ప్రకృతై
వికృతై
నీలాయై
పద్మినై
పంచదళాక్షితాయై
నితంబియై
అష్టదళనివాసినై
పద్మరాగాయై
పద్మినే
పరాంకుశాయై
పంచరత్నై
ఆగమై
కమలాయై
సిద్ధ్యై
సాధ్యై
వేదవినుతవై
సుఖవారిణై
సుఖసారిణై
అంగాంగై
అష్టచక్రదిగ్బంధినై
హూంకృతై
హర్షిణై
హర్షరతై
విశ్వవినోదినై

విలాసినై
దుర్ముఖ హరంతినై
దుర్ముఖవర్షి హారినై
కల్మషమోచనై
దనుజనిరోషినై
మధుమధురై
సమరసురై
భూత పిశాచ హంత్రే
బీజ సముద్భవై
రాజాక్షరీకృత్రై
రాసరతై
మధ్యగతై
ఘోరరతై
నివాసరతై
బీజలతై
విచారధురిణై
మోహితై
నాట్యరతై
భిక్షురతై
పల్లవినై
విలాసకృతై
కాంతి ముఖై
కుతూహలకృత్యై
వరినై
రహస్యసంచరాణియై
మహోగుహ్యై
స్వాహకారప్రియాయై
స్వధాయై
సుముఖాయై
వేద ఉచ్ఛృతై
భైరవ ప్రీత్యై
భక్త సంభవాయై
అష్టసిద్ధివటవై
స్వరసారిణే
ఆరాధ్య వరదేవతాత్మ
సంస్థితై



ఆవాహిత సర్వదేవతా ఋషిభ్యోనమః
అష్టోత్తర శతనామ పూజాన్ సమర్పయామి

**ధూపం**

దశాంగం గగ్గులోపేతం సుగంధం సుమనోహరం
ధూపందేయమితే దేవా గృహాణ వరదోభవ=ధూపమాఘ్రాపయామి

**దీపం**

ఘృతా వర్తి సంయుక్తం అంధకార వినాశనం
దీపం దర్శనమితే దేవ గృహాణ తిమిరాపహరణే దీపం దర్శయామి.

**నైవేద్యం**

కొబ్బరికాయలు కొట్టి - తాంబూలం సమర్పించి కలశాల ముందుంచి - పూలతో నీటిని చల్లి

ఓం భూర్భువ స్వాహా - ఓం తత్సర్వితుర్వరేణ్యం
భర్గో దేవస్య ధీమహి ధియో యోనః ప్రచోదయాత్ -
సత్యం వర్తేన పరిషంచామి

అమృతమస్తు - అమృతోపస్తరణమసి

ఓం శ్రీ లక్ష్మీ నారాయణాయ నమ, దత్తాత్రేయాయ నమః నవ నారసింహాయ నమః, నవసిద్ధి నవయోగ నవనాథ, అష్టసిద్ధి దేవతా సహిత ఆవాహిత ఋషిభ్యోం నమః

నారికేళ, కదిళీ ఫల సహిత అన్య
అనేకానేక పదార్థ నైవేద్యం సమర్పయామి

ఓం ప్రాణాయ స్వాహా -
ఓం అపానాయ స్వాహా -
ఓం వ్యానాయ స్వాహా
ఓం ఉదానాయ స్వాహా -
ఓం సమానాయ స్వాహా

మధ్యే మధ్యే పానీయం సమర్పయామి

అమృతా పిధా నమసి -

ఉత్తరా పోశనం సమర్పయామి

హస్తౌ ప్రక్షాళయామి - పాదౌ ప్రక్షాళయామి

శుద్ధాచమనీయం సమర్పయామి

**ఉపహారతి**

మంగళం కౌసలేంద్రాయ మహనీయ గుణాత్మనే

చక్రవర్తి తనూజాయ సార్వభౌమాయ మంగళం

అని హారతిని ఇచ్చి అందరికినీ చూపించి

ఓం నమః పార్వతీ పతయే హరహర మహా దేవ శంభోశంకర అని

మరల అక్షింతలు తీసుకొని ఆ ఆవాహిత దేవతా మూర్తులను మనసులో వుంచుకొని వ్రతకధలను అతిశ్రద్ధతో వినవలెను.

(కథ, కథకి మధ్యలో కొబ్బరికాయ కొట్టి ఉపహారతులీయవలెను)



తృతీయ భాగము

# కథా విభాగము

## మొదటి కథ

## లోక కళ్యాణమే

## శ్రీ లక్ష్మీనారాయణుల కళ్యాణ మహోత్సవము

॥ఏకాంతం సుఖమాద్యంతాం ప్రాక్కర్మ ప్రవిలాప్యతాం

ప్రారబ్ధ మిహ భుజ్యంతాం ప్రాప్తోయం బ్రహ్మానందం సమీక్షాతాం॥

బ్రహ్మానందమును పొందగోరు వారు ప్రారబ్ధ కర్మలను అనుభవించుచూ పూర్వ జన్మలలో సంతరింప జేసుకొన్న పాప కర్మలను ఎప్పటికప్పుడు సంయోగ వియోగముల చేత దూరము చేసుకొనుచూ ఏకాంతముగా ఆ పరబ్రహ్మమును ధ్యానిస్తూ వుందురో వారు ఆత్మ సుఖముల యొక్క ఆద్యంతములను కనుగొనుచూ పుణ్య భోగులగుదురు - ఇది వేదోక్తి -

దీనికి భక్తి, యుక్తి రెండునూ కావలయును. అదియే లోక కళ్యాణమునకు దారినిచ్చును ఏల అన - ఇది పరంపరాను ప్రవృత్తి.

### శివ కేశవాం వర్ధయంతి

ఒకనాడు కైలాసములో నిత్యము తపస్సు చేయుచూ తనను కాదని తన్మయానందములో మునిగి ఉన్న ఈశ్వరుని చూచి పార్వతీదేవి ఆలోచించి - ఈ సృష్టి, స్థితి, లయములకు ఆధార భూతుడైన శంకరుని ప్రాకృతత్వమును పరికించుటకై దివి నుండి భువికి దిగి - గంగానదిలో గ్రుంకులిడి కాలి నడకన పొద్దు పైకి రాగా - సకలము తెలిసిన విశ్వేశ్వరుడు ఆమెను గమనించి, ఆమెకు గమనమును చూపగా నెంచి - తన కఠోర తపో దీక్షకు కారణ భూతుడెవరో - ఆమెకు తెలుపగా కోరి - ఆ గంగ వద్దున వొక మునీశ్వరుని రూపమున కూర్చొని ద్వాదశాక్షర మంత్ర సంయుక్త మైన నారాయణ మంత్రమును పఠించుచూ వుండగా - పార్వతీ దేవి ఆ ప్రణవమూర్తిని చూచియూ చూడకనే నటించి బయలు దేరబోగా -

శంభువు నిండైన నవ్వుతో ఆ విశాలాక్షిని చూసి - అమ్మాయీ - ఎక్కడకు

పయనమైతివి - ఈ రీతిన వంటరిగా బయలుదేరిన మీబోటి సుందరీ మణులను చూసి లోకము వూర కుండునా - జాగ్రత్త సుమా - అని మందలించెను. అపుడా గౌరీ శంకరుని మదిలో తలంచుచూ - ఆ మహాత్ముని చూచి - స్వామీ తమరెవరో నాకు తెలియదు అయిననూ పరులతో మాటలాడుట పతివ్రతులకు శోభ నీయదు కదా - అనగానే

శంకరుడు నవ్వుచూ - కళ్యాణీ - చూడుము నీవు తెలిసి తెలిసి ఆపదల పాలవుచున్నావేమో నన్న శంక నాకు కలుగుచున్నది. అయిననూ నీ సాహసము కడు శ్లాఘనీయుము. కడు దుర్లభమైన యీ ప్రాకృతములోని అంతరార్ధమును గుర్తించక, గ్రహించక ఆపై ఏల ఇచట విహరింప నిచ్ఛ గించెదవు. ఇందులోని మర్మములు అన్నియూ కర్మ సంకేతములే. అందులో ధర్మా ధర్మముల జూడ మచ్చుకైనా కాన రాదు. తెలిసిందా? అనగానే

గౌరీ దేవి - కాలి నడకన పోవు నాకు వాటితో పని ఏముంది మునీశ్వరా - నా దారిన నన్ను పోనిమ్ము - ఆనక ఆలస్యమైన - అని సందేహించగా

శివుడు ఆమె తనను ఈశ్వరునిగా ఎరిగి ఏమైనా ఈశ్వర సంబోధన చేసేనేమోనని తలచి - ముందుగానే - అమ్మాయీ - నీవెవరివో నాకు తెలిసిపోయినది, నీ వూహయూ నాకు అర్ధమయినది. సకల చరాచరములలో జరిగే ప్రతి చిన్న విషయమూ పరాకు లేకుండా పనిగట్టుకుని తెలుసుకొనుటకు వచ్చిన పరాశక్తి వలె వున్నావు. లేకున్న నీ ఆగమనములోని మర్మము ఇంకేమైనా వున్నదా - అనగానే -

పార్వతీదేవియూ ఆ శివుని మాటలు విని - తనెవరో కాదు 'పరాశక్తి' అని తెలుసుకొన్న ఈ మహా పురుషుడు పరమేశ్వరుడు కాదు కదా అని సందేహించి - ఆనక తనలో తాను - ఆఁ అయిననేమి సర్వ ధర్మములకు అతీతమైనది ప్రాకృత ధర్మము. దానిని తెలుసుకొన్ననాడే అన్ని ధర్మములు బయటపడును అని తలంచి - ఆ మునీశ్వరునితో మరో మాట మాట్లాడక కార్యార్ధినిఐ బయలుదేరెను.

అలా భూమిపైకి వచ్చిన ఆ అపర్ణకు ఎక్కడ చూచినా బాధలే కనపడసాగెను. - ఆకలి, ఆశ, అసంతృప్తి, అభ్యర్ధనలు అన్ని చోట్లా ఆవహించి అందరి జీవితములూ దుఃఖమయము గానుండుట చూచిన ఆ దాక్షాయిని కొంచెము చింతించి ఆహాఁ ఆ



విశ్వనాధుని ఘోర తపో దీక్షా ఫలములు కేవలము కైలాసము వరకే ప్రాప్యమా - అతని సృష్టి, స్థితి, అంతయూ ఇంత దీనావస్థలో లయమగుచున్నావా? అయిన ఇక ఏమి లాభము? ఇపుడు నా శక్తి చేత ఈ పుడమిని అంతయూ స్వర్గ ధామముగా మార్చి - కష్టమన్నది ఎక్కడా లేకుండా చేసి అందరినీ సుఖవంతులుగా తీర్చి దిద్దెదని తలచి తన మహిమను ప్రకటించగానే -

ఆమె కనుల ముందు సృష్టి అంతయు విలాసభరితముగా మారిపోయెను. అది చూచి ఆమె ఆనందముగా విహరించుచుండ - అంతలోనే సృష్టిలో జడత్వము రాసాగెను. అందరూ సంబంధ బాంధవ్యములు మరచి 'ఎవరికి వారే యమునా తీరే' లాగా వొకరి గురించి వేరొకరు పట్టించుకొనక క్షణకాలములోనే చెల్లా చెదరవసాగిరి.

అది చూచి అమ్మ అయిన పార్వతీ దేవి అచ్చెరు వొంది ఇక చేయునది ఏమియూ లేక సకల కళ్యాణ శుభగమూర్తి అయిన శ్రీమన్నారాయణుని స్తుతింప - పిలిచినంతనే పలికే ఆ దయాళువు లక్ష్మీ సమేతుడై ఆమె ముందుకి వచ్చి - అమ్మా భవానీ - ఏమి? నన్నీ విధముగా పిలచి ఇలకు రప్పించితివి. చూడ చూడ నీవేదో చింతలో పడి పోయినట్లున్నావు, కారణమేదో తెలుపమని కోరగా - అంబఐన జగదాంబ - తనకు తానుగా చేసి చూపినవన్నియూ ఆ శ్రీహరికి తెలిపి నిలువ

అపుడు సర్వాంతర్యామి అయిన మాధవుడు పార్వతీ దేవిని చూచి - అమ్మా! జగత్కళ్యాణ కారిణివి. అయినా నీలో యీ జంఝూటములు ఏల చోటు చేసుకొన్నవో ఆ ఈశ్వరునికే తెలుసు. అయిననూ లోక కళ్యాణార్ధమై నీవు చేసిన ఏ పనియూ వృధా బోదు. ఇకపై ఈ పుడమి అంతయూ స్వర్గధామమయి, వైకుంఠ దామమయి మనగలదు అని వాగ్ధానమీయగా

పార్వతీదేవి విస్తుపోయి - ఓ ఆదిపురుషా-అనంతశయనా - శ్రీమన్నారాయణా - నీ నెలవైన వైకుంఠము దివ్యమై వొకటి వుండగా యీ పుడమి నంతయు వైకుంఠముగా చేసిన మరి పాప పుణ్యముల పరిధికి తారతమ్యములు ఏమి వుండును? చూసితివి కదా నేను ఇపుడు చేసిన పొరపాటు అనగానే - శ్రీ హరి నవ్వుచూ - అమ్మా జగజ్జననీ ఇందులో నీ పొరపాటు ఏమియూ లేదు - లోక

కళ్యాణమే గదా నీకున్న అభిలాష. అంతకన్నా మిన్న ఐన అదృష్టము ఈ మానవులకు ఎక్కడ నుంచి లభించును. ప్రాకృతమున పడు మానవులకు అది అసాధ్యము గాని, జన్మ కర్మ స్వభావమును తెలుసుకొని మసలు వారికి నిత్యమూ వైకుంఠము కరతలా మలకమే గదా అని అనెను.

అపుడు పార్వతీదేవి ఆ పురుషోత్తముని చూసి - మాధవా - నీ మాటలలోని పరమార్ధమును గ్రహించని దాననయితిని - కొంచెము విశదముగా చెప్పమనగా-

ఆ శ్రీహరి ఆమెతో - దాక్షాయనీ - నీవు అడుగవలసిన దానినే అడిగితివి - ఏలన వైభోగానందమునకు నిలయమ్మైన లక్ష్మీనారాయణ సమాయుక్త ప్రభాభాసురమైన వైకుంఠము భువిపై ఎక్కడ లేదు. అన్నింటా ప్రకాశవంతమై వున్నది. కావుననే - కొందరు జ్ఞానముచే దానిని ప్రకాశింపగా చేసి ప్రశంసించెదరు. కొందరు విజ్ఞానవంతులైన కర్మలతో దానిని పరిశీలించి ఆనందించెదరు. కొందరు ధ్యానించి పరవశించెదరు. కొందరు దానములు, మరి కొందరు వ్రతములు చేసి సుఖభోగులగుదురు. మరికొందరు యజ్ఞయాగాది క్రతువులు చేసి తృప్తినొంది చరించెదరు. కొందరు తపములచే ఆ దివ్య సంపదను సంప్రాప్తించుకొందురు. కొందరు బ్రహ్మచర్యమును అవలంబించి, కొందరు గృహాస్థాశ్రములలోనే వుండి సదా - సదాచారా పారాయణులై దీర్ఘ జీవులై చరించి స్మరింతురు. కొందరు సన్యాసులై, కొందరు వేద పండితులయి ఆ వైకుంఠము ప్రాప్తింప చేసుకొనగా సాధన చేయుదురు. ఇంతఏల - ఓ విశ్వసాక్షినీ - నీ దయా దాక్షిణ్యములు గల ఎల్లవారూ ఈ భువిపై జీవించుచూ యధేచ్ఛగా వైకుంఠ ధామమును పొందుటలేదా? అని అనగానే-

పార్వతీ దేవి - విష్ణువును చూసి శంకతో, అటులయిన వైకుంఠ వాసా, మరి నే చేసిన ఈ సాహసము నేడేల విపరీతమైనది - అని అనగానే

విష్ణుమూర్తి కరుణామూర్తిఐ - పార్వతీ దేవితో ఇట్లనెను. అమ్మా కళ్యాణీ - అందరికీ తల్లివైన నీవు కేవలము మాతృత్వపు ఆలోచనలతోనే పుడమిని చూడగోరి పతిని విస్మరించితివి. దానికి ఫలితమే యీ విధి వైపరీత్యము.

ఆదిదంపతులయిన మీరు పరస్పరము ఏదియూ ఆలోచించక అడుగు ముందుకు వేసితిరి. అని అనగానే అంత దనుక అప్రదర్శనుడైన ముని వేషధారిఐన



విశ్వనాధుడు ముందుకి వచ్చి

ధన్యోస్మి నారాయణా, ధన్యోస్మి అనగానే -

నారాయణుడు - చిరునవ్వుతో అతనిని పరామర్శించి, చూచితివా శంకరా! - నిత్యము జప తపములలో ఆనందమున వోలలాడు నీవు లోక కళ్యాణకారిణి ఐన జగన్మాతను వీక్షించక జాగు చేసితివి. దానివలన ఫల మిలాగుననే వుండును. ఏల అన? ప్రతివారు తమ తమ నైజములతో ప్రకాశించుచూ ఎవరికినీ ఎవరితో తీసిపోము అన్న ఆలోచనలు కలవారయి వుందురు. ఇది లోక సహజము. అది జీవిమనుగడకు చాలా ముఖ్యమైన జిహ్వ. అదియే నామాయ రూపమున నేడు పార్వతీదేవిని ఆవహించినది అనగానే -

పార్వతీదేవి కించిత్తు విచారించి, విష్ణుమూర్తిని చూచి, జనార్ధనా నీ మహిమ తెలుసుకొనుటకు ఎవరికి సాధ్యము. అయినా నా కోరిక వొకటి కలదు. కర్మవశాత్తు పాప కూపములలో పడి నిత్యము నరకములు అనుభవించు యీ మానవ జాతికి ఏదేని మేలునొనరించిన గాని నా మనసు కుదుట పడదు అని అనగానే -

శంకరుడు నవ్వుచూ - అది ఏమి దేవీ - ఒక్కసారి నారాయణా అని అన్నంతనే నవ్యతను ఇచ్చి బ్రోచే యీ నరహరి తలచిన చాలు నీ కోరిక సఫలము కాదా? అని మరల ఆ హరిని చూచి హే నారాయణా వింటివి కాదా? భవాని కోరిక - అని అనగానే-

శంఖ చక్ర గదా పద్మ వన మాలాధారిఐన శ్రీ హరి ప్రసన్నుడై - శంకరా సకల చరాచర మనోభిలాషిఐ నిత్యమూ రమించు 'నారాయణ' మంత్ర ప్రతిభ గురించి - నీకు తెలియదా - అయిననూ చెప్పెదను వినుము.

పార్వతీ దేవి కోరిక చాలా అద్వితీయమైనది. భిన్నత్వంలో ఏకత్వం చూపించుటకు ఆమె చేసిన కృషి అజరామరమయినది. నిజానికి శివకేశవులలో బేధం లేదు. పరస్పరము ఒకటే అయిననూ వేరుగా కనపడే ఈ అపురూప లాస్యాన్ని అర్ధం చేసుకొన్న వారు ధన్యులు అయ్యెదరు. అలా అవటమే గాక వారు లోక కళ్యాణ కారకులు కూడా అగుదురు. అటువంటి వారు ఎక్కడ వున్ననూ అది వైకుంఠమే గదా శంకరా - లక్ష్మీ ప్రదమైన శివాంశ - ముక్తి పధమైన విష్ణువాంశలు రెండునూ

వొకటే కాదా - ఆత్మ, పరమాత్మల కలయికయే కదా లక్ష్మీ నారాయణుల కళ్యాణము. అలా అనుకున్ననాడు లోక కళ్యాణము కొరకై నిరంతరము ఎప్పటి కప్పుడు నేనే పుట్టుచూ, భక్తుల మనోభీష్టాలను తెలుసుకొనుచూ సంచరించెదను -

అమ్మా గౌరీదేవి ఇక నీకు చింతలేదు గదా. నీ మనోభీష్టము నెరవేరు గాక అని దీవించెను.

అపుడు దేవతలందరూ కలసి శివ కేశవుల కలయికకు నాందిగా నిలచిన పార్వతీదేవిని చూచి కడు శ్లాఘించిరి. అందరూ వారిపై పూల వర్షమును కురిపించిరి.

పార్వతీదేవియూ సంశయము వీడినదియై శంకరునితో సహా నంది వాహనా రూఢురాలై కైలాసమునకు చనెను. లక్ష్మీనారాయణులు పరమానంద భరితులై పార్వతీదేవి కోరిక తీర్చనెంచ పుడమిపైనే ప్రకాశించసాగిరి.

ఈ కథను చదివిన వారు విన్నవారు పార్వతీదేవి కరుణకు పాత్రులగుచూ నిత్య సంతోషములు బడసి - సుఖించెదరు - ఆ లక్ష్మీ నారాయణ అనుగ్రహమునకు పాత్రులయి అంత్యమున వైకుంఠ ప్రాప్తిని పొందెదరు.

సర్వే జనాః సుఖినోభవంతు

శుభం భూయాత్

సర్వం శ్రీ శిరిడీ సాయినాథార్పణమస్తు



## రెండవ కథ

## అష్ట సిద్ధి వర ప్రదాత ఐన సద్గురు సాయిని తలచు మనోరథ సంకల్పమే ముక్తికి మార్గము

కుహర సాగరములో పడి అనేక రీతుల పుట్టుచూ గిట్టుచూ వున్న మానవుల మనో సంకల్పములను అవలీలగా పూర్తి గావించు యీ కథ మహా మహిమాన్వితమైనది.

భిక్షౌషధం చికిత్సంతే విధివశాత్ ప్రాప్తేషు దుఃఖరోగినాం

ఉదాశీన మిప్సితం సర్వం సుదూరయేత్ సుకృత కర్మనాం

'ఇది నా వంతు' అన్నారు బాబా

దాసాను భూతియే అందుకు తార్కాణమైనది

పూర్వము ఈశాను పురము అను గ్రామమున అనుచింతనుడు అనువొక మహా యోగి కలడు. అతడు తన భక్తి ప్రపత్తుల చేత సదాశివుని మెప్పించి, అష్ట సిద్దులను బడసి, దానిని సార్ధకము చేసుకొనుటకై సుగంధి అను వొక సుందరాంగిని పెండ్లి ఆడి సుఖించ సాగెను. ఆ తరువాత వారికి 8 మంది సంతానము కలిగిరి. వారిలో 4 గురు కుమారులు - 4గురు కుమార్తెలు కలరు. కుమారులు చక్కటి గుణ సంపన్నులయి తండ్రికి తగ్గ తనయులుగా పేరు బడసి సార్ధకతను సులభము చేసుకొన సాగిరి. కానీ కుమార్తెలు మాత్రము సుసంపన్నుల ఇంట కాలిడి సుఖభోగ లాలసులైననూ, సంతాన వంతులయిననూ - అవన్నీ తుచ్ఛమని తలచి ఎవరికి వారు విరాగినులై భగవదనుగ్రహము కొరకు తమ తమ ఇచ్ఛలను వదిలి జప తపముల యందు, వ్రత హోమముల యందు మనసు నిలిపి కాలము గడపసాగిరి.

అది చూచిన అనుచింతనునకు చింత మొదలాయెను. అతనిలోని భక్తి భావము నశింపసాగెను. శివ పంచాక్షరిని వదిలి చింతసంతయు తన కుమార్తెలపై నుంచెను. అతని అల్లుళ్లునూ తన కూతుళ్ల ప్రవర్తనలకు విసిగి వేసారి వదిలివేసిరి. అది చూచిన అనుచింతనుడు కడు దుఃఖితుడాయెను. ఆయన శక్తులన్నియు కాల మహిమ చేత కనుమరుగాయెను. ఏలయన శక్తులు, సిద్ధులు పొందుట చాలా కష్టము అయిననూ వాటిని నెలబెట్టుకొనుట ఇంకా కష్టము కదా - నిరంతర దీక్ష

పట్టుదలలు వలననే అది సాధ్యమగును. అనుచింతనుడు ఆ విషయము మరచి తన కూతుళ్ళపై మమకారముంచి అన్నియూ కాదను కొనెను - నిజానికి అతడు సర్వ గుణ సిద్ధి సంపన్నుడు. కావలయునన్న అవి అతనికి సుఖ ప్రాప్తి నిచ్చి తరింపజేయగలవు. కాని ఈశ్వరాజ్ఞ ఎవరికి తెలుసు. అనుచింతనుని కొమరులు ఆ విషయములను అర్థం చేసుకొని తండ్రి దుఃఖములో ఇసుమంతైనా పట్టించుకొనక వారు 'సాధన' అనెడి సన్మార్గములో చరించుచూ ధన్యులయిరి. అది చూచిన అనుచింతనుడు ధనముండియు అక్కరకు రాక - శక్తి వుండియూ చేత కాక దిగులు పడి ఆపై విసిగి వేసారి తీర్ధ యాత్రలు చేయనారంభించెను. కాని అవి కూడా ఆయనకు కష్టముగా కనిపించసాగెను. ఇంటిన పడి కోడళ్ళు - కూతుళ్ళు కలహములకు దిగసాగిరి - అది చూచిన అనుచింతనునకు బుద్ధియేగాక దేహమూ సహాయపడక క్రుంగసాగెను. ఏ దేహముచే - ఏ జ్ఞానముచే అతడు అణిమాది అష్టసిద్ధులను బడసి ఆనందమును పొంది కడకు సంసార కూపములో బడి ఎలా అన్నింటినీ త్యజించి అంత్యదశకు చేరినాడో వూహించుకొని. ఇది మానవ సాధ్యమైన పని కాదు. అందుకనే ప్రతిఫలముగా ఇన్ని వొడు దుడుకులు వచ్చినవి - కావున పరాత్పరా - నాకిక ఇటువంటి జన్మనీయకుము - నీ చరణార విందములు చాలు - భక్తితో కొలచి తనివి తీర్చుకొనెదను అన్న ఆశ కలవాడయి ఆయుష్షు చెల్లి కడకు మరణించెను.

అతని ఆఖరి కోరిక అతని ఇంటిలోని వారికి ఎవరికీ తెలియదు. కాని సనాతనుడైన, నిత్య నిర్మలాకారుడైన పరమేశ్వరుడు అతని ఆఖరి కోరిక తీర్చుటకై మరల జన్మనిచ్చెను.

తత్ఫలితముగా అతడు భోగ సంధాయిని అయిన గోదావరి తటమున వొక కుగ్రామములో ధనవంతుడయిన బ్రాహ్మణుని ఇంట జన్మించి గత జన్మ, కర్మ సంస్కారముల చేత యోగ్యుడై తృప్తిగా జీవనము చేయ సాగెను.

అయినా సర్వాంతర్యామి అయిన సర్వేశ్వరునికి తెలియనిది ఏమున్నది? ఎవరిని ఎచటకు చేర్చాలో తెలిసిన ఆవిధాత ధననాథ నామ ధేయుడైన అతనికి అడిగినవన్నీ ఈయ సాగెను. ఆశ్చర్యమేయనగా గత జన్మలో అతడు అన్ని సిద్ధులూ



బడసియూ అవి పనికి రాక కష్టములు అనుభవించెను. కాని ఈ జన్మమున అటువంటివి ఏమియు లేకున్ననూ సుఖములు అనుభవించసాగెను.

వివాహానంతరము మరల అతనికి 4 కొడుకులు, 4గురు కుమార్తెలు కలిగిరి. గత జన్మలో విధివశాత్తు సంతానముపై మక్కువ చూపి తాను పడ్డ తపన, బాధ, జ్ఞప్తికి రాకపోయిననూ, ఈ జన్మతః స్వతహాగా పిల్లలపైన అధికమైన మమకారమును పెంచుకొనక అందరిలోనూ భగవంతుడున్నాడని, సర్వస్య శరణాగతినే పెక్కుగా నమ్మి, దత్త గుణోపాశుడై సాయినాధునే పరమాత్మగా నెంచి దాన ధర్మములు చేయుచూ పేరు గాంచెను. అలా ఈ జన్మలో అతడు భవబంధనములు ఏమియూ లేకుండా చేసుకొన ప్రయత్నించి కృతకృత్యుడైననూ, భగవత్ సంబంధములో భక్తులు చేయు ప్రతిపనియూ ఆయన సంకల్పములే గదా. ఆ పరమాత్మ భక్తులను పరీక్షించి గాని పరిరక్షించడు కదా.

ధన నాథుడు ఎంత చేసిననూ అది భగవత్ సేవలో కొంత మాత్రమే - చేయవలసినది ఇంకా ఎంతో వున్నది అన్న వాంఛ గల వాడయిననూ అతని వూహ మాత్రము వార్ధక్యపు చింతనపై అధికమాయెను. గత జన్మలో అష్టసిద్ధుల ప్రాబల్యము వలన అతనికి దేహ చింతన లేదు. కాని భగవంతుని దృష్టిలో మానవునికి ఏదిలేదో అదే కలిగించి జగన్నాటకమును ఆడించును. ఎవరికి ఎపుడు ఏది ఈయవలెనో అతనికి బాగా తెలుసును.

అందువలన ధననాథుడు తన వయసును చూసుకొని దిగులు చెంది శక్తి వంచన లేకుండా పుణ్యగతులు పొందుటకై పుణ్య కార్యములు చేయుచూ కడకు పెద్దలిచ్చిన సిరిసంపదలను వృధా చేయ నెంచక ఆ శాయి నాథునికి వొక ఆలయము కట్టించి ధన్యుడాయెను. అంతటితో ఆగునా ఆ భగవత్ లీలలు - చిత్తము ఎప్పుడు కొత్తదనము కోరు మానవ నైజములో మార్పు ఎలా వచ్చును.

అందువలన ధననాథుని మనసు మరల మానసిక శాంతికి దూరమైనది అందుకై అతడు అనేక తీర్థములను సేవించి, మహాత్ములను దర్శించి ఇంక ఇలా వున్న చాలు అని తృప్తి పడసాగెను. కాని తృప్తికి అంతు ఎక్కడ వున్నది. అనునిత్యం ఆవేదన పడే ఆ ధననాథుని ఆత్మ తృప్తి ఎంత పెరుగుచున్నదో ఆశయూ అంత

పెరగసాగెను. భవ బంధనములు దూరము చేసుకో గలిగిన అతనికి భావ బంధములు పట్టి పీడించసాగెను. తదనుగుణముగా అతనిలో శక్తి పెరిగి - ఇక జీవితము ఉన్ననాళ్ళయినా సరే భగవంతుని సేవ చేసి తరించవలెనని తలచిన వాడయి బహువిధముగా యజ్ఞ యాగాది క్రతువులలో భాగములు పంచుకొనుచూ ప్రజ్ఞగలవాడయి సుఖించసాగెను.

భోగి కానిదే ఎవ్వడునూ యోగి కాలేడు. దానికి కాల నిర్ణయము లేదు. కర్మ సాక్ష్యమే నిజమైన సత్యము. జగత్కర్త, విధి సంధాన కర్త ఐన విశ్వనాధుడు ఆ ధన నాధుని మనసు నెరిగిన వాడయి అతనికి జీవన్ముక్తిని, మోక్ష ప్రాప్తిని ఈయగోరి - జీర్ణ శరీర బాధను దూరం చేసి తన దరికి చేర్చుకొన్నాడు - కైవల్యమును పొందిన ధన నాధుడు ఆపై శాయి నాధుని కంఠమున రుద్రాక్షయై విలసిల్లినాడు. ఇది అతని సంచిత పుణ్యరాసి ప్రభావము.

భగవంతుడు కోరిన అన్నియూ నిచ్చును. కాని ఏది కోర వలయునో అదే కోర వలయును. అపార సంపదలు, అన్ని మహిమలు గలిగిన అష్ట సిద్ధుల ప్రభావము అపార కృపా మూర్తిఐన శాయి నాధుని చెంత నిత్యమూ విరాజిల్లుచూ వుండును. అవి అతనికే శోభనిచ్చును. అంత కంటే అత్యంత శక్తివంతమైన 'శరణాగతి'ని ఎన్నుకొన్న చాలు అదే అష్టసిద్ధులై జన్మను ధన్యము చేయగలవు. ఇవి వొక్క రోజులో వచ్చేవి కావు. జన్మజన్మల కర్మముల కలయికల వలన సంభవించు సత్కర్మలే అందుకు మూలము. అందుకు ఉదాహరణయే ఈ ధననాధుని కధా సారాంశము. ఈ విషయము తెలుసుకొన్న చాలు భోగ లాలసులు - యోగ లాలసులై సుఖించగలరు. అదే మాండవీయము - దాస భక్తికి దర్పణము

బోలో సచ్చిదానంద సద్గురు సాయి నాధ మహరాజ్‌కి జై

సర్వం శ్రీ శిరిడీ సాయినాధార్పమస్తు



## మూడవ కధ

## సద్భక్తులను తనకు తానుగా వచ్చి కటాక్షించే దత్త కధ

సంగతః సత్పురుషాణాం ధృడ శక్తి ధృడ దేయతాం

అనుదినం శాంతాను పరి వేషితాం కర్మాన్ త్యజో సద్భావనా జనితః

పూర్వము ఈశ్వరమ్మ అనువొక భక్తురాలు భవానీపురము అను వొక గ్రామమున నివశించెడిది. ఆమె అత్యంత భక్తురాలు. దత్తో పాసనా ప్రతిభచే రాణించుచున్నది. ఆమెను దర్శించుటకు వేలాది మంది భక్తులు అనేక గ్రామముల నుండి బండ్లు కట్టుకొని రాసాగిరి. భవ్యతకు ఎక్కడా లోటు లేని ఆమె ఏది చెప్పిన అది జరుగసాగెను. కడకు ఆమె మాటయే భవిష్యత్తుగా మారి అందరినీ ఆశ్చర్య పరచసాగెను. ఇంత ఐననూ ఆ ఈశ్వరమ్మకు ఇసుమంతైనా అహంకారము లేక కామ క్రోధ మద, మాత్సర్యములపై విజేతయై వన్నెకెక్కెను. విజయ గర్వము ఆమెలో అసలు చోటు చేసుకోలేదు. సరి కదా ప్రజలకునూ ఆమె అదే విధముగా బోధలు చేయసాగెను. ఏల అన ప్రకృతి మహిమ అపారము. అది అత్యంత విస్తారమైనది. త్యాగవంతమైనది. అలా అన్నియూ త్యజించిన వారే త్యాగి కాగలరు. ఆ త్యాగియే యోగి కాగడలడు - ఆ యోగియే కర్మాను ఫలముల చేత భోగియూ కాగలడు. సృష్టి వైవిద్యము తెలిసిన ఈశ్వరమ్మ ఆ త్యాగమును సుసంపన్నము చేసుకొని అది జనులకు నిర్విరామముగా చెప్పసాగెను. అలా అమె మానవ కాంత ఐననూ ఆ భవానీ పురములో ఒక భవానిగా పేరు గాంచెను భక్తులు పెరిగే కొలదీ ఆమెకు మానవ సేవ అధికమాయెను. అయిననూ ఆమె సమయము దొరికిన చాలు క్షణము కూడా వృధా చేయక ధృడ భక్తిని ధృఢము చేసుకొనుచూ సంతసింపసాగెను.

ఆమె భక్తి ప్రవత్తులకు మెచ్చి పరమేశుని పట్టపు రాణి అయిన పార్వతీ దేవి సంతసముతో ఈశ్వరుని చూచి - చూసితివా ప్రభూ- నేడు ఈశ్వరమ్మ ఎంత సంతసముగానున్నదో - ఆమె చేసుకొనుచున్న పుణ్యము అపారము. ఆమె కీర్తి ముందు నా ప్రతిభయూ నేడు మిణుకు మిణుకు మనుచున్నదన్న మాట సత్యము - ఆమెకు ముక్తి నొసగరా అని అడగగానే - ఈశ్వరుని మనో నేత్రము తెరుచుకొన్నది.

'విధినాం విరచితే విద్వత్ సర్వం ప్రళయాంతకః' అని తెలుసుకొన్న వాడయి, అతడే దత్తుగా, సాయిగా, అంతర్యామిగా, అవధూతగా ఆమె ముందుకి వచ్చి ఆమె

సర్వ సంచిత పుణ్యము బిక్షా రూపమున అర్ధించెను. సతతమూ నిర్మలముగాచరించు ఈశ్వరమ్మకు అర్థం అయినది. నా దత్తుడే వచ్చి నన్ను కడతేర్చనున్నాడన్న అంకిత భావము పెంచుకొనునదియై ఆమె ఆ ప్రభువును చూచి - హే దత్త ప్రభో-జ్ఞాన గుణ ప్రదాతా - ముక్తి దాతా - నీ దయ కోసమే గదా సకల చరాచరములు సర్వత్రా వేచి వున్నవి. కోరిన వారికి కొంగు బంగారము చేసే లోకాను చరితా నీకు నమోవాక్కములు - సర్వలోక సమన్వితా - నీ రాకకు కారణము నాకు అర్థమయినది. ఏనాటి పుణ్యఫలమో గదా నీవు నాకీ వైభోగమును ఇచ్చి దర్శనమిచ్చితి. హే కృపాళో, భక్తవత్సలా, నీవు పిలిచిన రాని వారెవరు? నీ కోసమే గదా యీ విచిత్ర సృష్టి చిత్ర విచిత్రములుగా అలరారుచున్నది. ఇదిగో నా పుణ్యమునే గాదు. నా ప్రాణములు కూడా స్వీకరించి నన్ను ధన్యురాలిని. చేయుమా! అని అర్థించ భిక్ష రూప ధారిఐన ఈశ్వరుడు ఆమెను చేరదీసుకొని తల్లీ - సృష్టి రహస్యము నీకు తెలియనిది కాదు. జీవుల మనుగడ జనన - మరణ బంధాల చక్రములలో సదా చరించవలసినదియే గదా - ఈ జన్మములో నీవు చేసిన పుణ్యకార్యములు సఫలము చేయ గురుమూర్తిగా నేనే నిలచి రాబోవు జన్మలో నీకు జన్మ రాహిత్యమును ఈయగా నిర్ణయించుకొంటిని అని చెప్పి దీవించి అంతర్ధానమాయెను.

ఆ తరువాత ఆ దత్త ప్రభువు అపార దివ్య దర్శనానంద సంపదతో ఈశ్వరమ్మ అనేకానేక అద్భుతములను పుడమిపై చూపి కడకు దేహమును త్యజించెను.

అలాగే ఆమె మరల జన్మలో ఆవిర్భవించి గురు స్వరూపమును అన్నింటా గాంచినదియై జన్మతః భక్తి తత్పరురాలయి ధన్యత నొంది పదుగురుకి ఆ దివ్యత్వమును పంచగా నెంచి పదిల పరచుకొన్న ఆమెలోని దత్త పరంపరాశక్తిని పదుగురి ముందు వుంచి తృప్తినొందెను.

మనసున ఏది తలచి అది లభించును. ఏరికోరిన అది వరించును. అందుకే ప్రతివారు నిష్పక్ష వైఖిరిని అవలంబించుచూ కార్యాచరణలోవున్న వారి జన్మ ధన్యమగును అన్నమాట నిర్వి దాంశము అని చెప్పు ఈ కథ చదివినా, వినినా వారు ఈశ్వరార్పణమైన దత్తానుగ్రహమును తప్పక పొందెదరు గాక -

హరి ఓం తత్ సత్

సర్వం శ్రీ శిరిడీసాయినాథార్పణమస్తు



## నాల్గవ కథ

## భక్తిని పరీక్షించే నరసింహుని నవ్య కథ

### దత్తాంశ శాయి ఉవాచ

కార్యమితి - కార్యమితి, కార్యాను రమితి
పాపౌఘ దుఃఖం పలాయనంతాం
భవసుఖం ప్రాప్తేషు ఆత్మాబ్ధి వాసాం
అనఘాది రూపం సుఖభోగ లబ్దేన్ -

బ్రహ్మాండమును ఆవహించి వున్న శ్రీ మన్నారాయణుడు సర్వలోక సమాహితుడు - సమన్వితుడు. ఆయన రూపు రేఖలకు అంతు లేదు. "ఇందు కలడు - అందు లేడు" అన్న సందేహము వలదు" అన్నట్టు ఆయన దివ్యత్వము అన్నింటా వ్యాపించియున్నది. అది నిర్భేధ్య భక్తికి తారకమయినది. ఆ తత్వము భద్ర హేతువుగా, సర్వతో ముఖముగా, ఉగ్ర, వీర, జ్వలంత భీషణమై వొప్పారుచూ మృత్యువునే హరించు మహా విష్ణువుగా, కడకు నృసింహములా కన్పించి నరహరిఐ నా శక్తి అసాధారణమైనా నేను కూడా సాధారణ జీవమునే - నన్ను తలచినంతనే చాలు తప్పక కష్టాలు తొలగిస్తానని, సకాలంలో అటువంటి వారిని ఆదుకొంటానని తరచి తరచి చెప్పే తన్మయత్వపు గాధలు ఎన్ని యోకలవు. అందులో సర్వ మత సమ్మతమైన ఈ వృత్తాంతము కడు చక్కనిది. పరమేశ్వరుని ప్రతిభకు గీటురాయి.

పూర్వము వొకనాడు గాణుగా పురమున అదృశ్య రూపములో నెలకొనియున్న దత్త దిగంబరుడైన నృసింహ సరస్వతి యధావిధిగా అవని అంతయూ తిరుగుచూ ఆవలోకించుచుండగా -

ఆ గాణుగాపురములో కేశవుడు అనునొక యతి మృత్యుంజయ మంత్రోపాసనా ప్రవిష్టుడై అహోరాత్రములు తన దినచర్యగా నెరిగా ప్రవర్తిల్లుంచుడ అది గాంచి ఆ నరహరి, అతనికి ధన్యత నొసంగుటకై అతని ముందుకు వచ్చి సర్వ యోగ కుండీ కమండలధరుడై, సన్యాసిగా అతనికి దర్శనమిచ్చి, ఆపై అతనిని పరీక్షించగా నెంచి - అతనితో -

ఓ - కేశవా - ఏమది జపించుచున్నావు - సద్గురువు నామము వొక్కటే గదా పవిత్రమయినది. అదే కదా - వేద శాస్త్రములన్నియు ఆఖరికి నిర్వచించిన

రహస్యము. అట్టి మహా సమర్ధవంతమైన మంత్రమును విడనాడి ఏల ఈ విధముగా అధిక శ్రమను అనుభవించుచున్నావు. పో వెళ్ళి విశ్రాంతి తీసుకో - ఆ శివుడు నిరామయుడు - నీకు అంత తేలికగా దర్శన మీయడు. అనన్యమైన ఆయన శరణు దొరకవలెనన్న ముందు గురువును అర్ధింపుము లేకున్న ఆ దివ్య సంపదను పొందలేవు అనగానే -

కేశవుడు తత్త్వ దృష్టితో చూడగా సజీవ స్వరూపుడయిన నృసింహ సరస్వతి అతనిక దీక్ష నొసగు ప్రేమ స్వరూపమైన గురువుగా కనిపించెను.

అపుడు కేశవుడు వెంటనే శరణాగతిని పొంది అతనితో ప్రభూ నా జన్మధన్యత నొందుటకు తారక మింకేది వున్నది? అని అడుగగా -

సద్గురువైన నృసింహుడు అతనితో - 'ఓ కేశవా - నీనిష్ట నాకు కదు నచ్చినది. కాని ధర్మాచరణ చేయనిదే అది పరిపూర్ణమవదు.

మహా భయంకరమైన జీవన్మరణముల మధ్య నలుగు మానవులు అన్నియూ త్యజించి నా కడకు వచ్చిన గానీ శీతల సమ్ముఖుడైన ఆ శివుడు నీ అభీష్టమును నెరవేర్చడు - అని అనగానే

కేశవుడు చిన్నగా నవ్వి కామనా స్ఫూర్తితో ఆ గురువుని చూచి ప్రభూ - చమత్కరించి మాటలాడుటలో మీకు మీరేసాటిగా అనిపించుచున్నారు. ప్రకృతి స్వరూపుడైన ఈశ్వరుని కంటే మిన్న ఐనది ఏది? మానవ రూపమున దర్శనమిచ్చిన మిమ్ములనే నా భక్తి పారవశ్యములు మోహితునిగా చేసినవి గదా - అందులకే మీరు నా ముందుకి వచ్చి నన్ను పరీక్షించగా నెంచితిరి - గురువన్న శివుడే - అంతేగా అనగా - పరిపూర్ణ నిశ్చల మనస్కుడైన ఆ నరహరి మారు మాటాడక వెడలి పోయెను.

ఆ తరువాత -

మహా మృత్యుంజయ స్తోత్రమును నిరవధికముగా జపించు కేశవుడు కాల వశమున అసువులు బాసెను. తరుణ వయస్కుడైన అతని మరణము చూసిన ప్రతివారు అతడు ధన్య జీవి అని అనుకొనిరి.

కాని, భక్తార్ద సులభుడైన శంకరుడు - ఆ కేశవుడు నృసింహుని మాటలు లెక్క చేయనందులకు అతడిని "కొరట" అను గ్రామములో ఒక బ్రహ్మ జ్ఞాని ఇంట 'మురారి' నామముతో జన్మింపగా చేసెను. కాని విధి వశమున అతనికి విద్య



అబ్బలేదు. దానితో అతడి తండ్రి బహు దుఃఖించి అతనిని ఆలయము శుభ్రపరచుటకు నియమించెను.

అలా వొకరోజు ఆ మురారి ఉదయముననే లేచి ఆలయము శుభ్రపరచుటకై పోగా అక్కడ ఉగ్రనరసింహుడైన నరహరి నిలచి అతనిని భయపెట్టి తరమ వలెనని చూసెను. కాని దైవమన్న నమ్మకమున్న మురారి బెదరక తన పని తాను చేయుచుండగా - శ్రీ హరికి జాలి కలిగి అతనిని దీవించెను.

అంతే అతనిలో జ్ఞాన జ్యోతి వెలిగెను. అతని శక్తిని చూసి ఈర్ష్యనొందిన వారందరూ అతనిని విద్యా విహీనుడు అని గేలి చేసిరి.

అది చూచి మురారి బాధ నొంది - తన ఆరాధ్య దైవమైన శివుని చూచి స్వామీ - నన్ను విద్యా విహీనునిగా చేసి ఏల భంగ పరచితివి. ఆ జ్ఞానమును నా కిమ్ము అని ప్రార్ధింప - భోళా శంకరుడైన శివుడు అతనిని చేరదీసుకొని సత్సంగమముచే అది నీకు సంప్రాప్తమగు గాక అని దీవించెను. అప్పటి నుండి మురారి స్థిత ప్రజ్ఞతతో ధైర్యమును, ధైర్యముతో జ్ఞానమును, జ్ఞానముతో స్నేహమునూ, స్నేహముతో ధర్మమును, ధర్మముతో విద్యను, విద్యతో అహమును విడనాడి - దానితో కామ క్రోధములనూ జయించి అచంచలమైన భక్తితో శివారాధన చేసి మాత్సర్యము అనెడి భోగమును త్యజించి కడకు పురుషార్ధ సాధనతో అంతః కలహములకు తావీయక కనులు మూసెను. కాని గురవు అనువాడు లేడు కావున అతని జన్మ కర్మ సాధన పూర్తి కాలేదు.

మరు జన్మలో అతడు మరల వొక బ్రాహ్మణుని ఇంట నరసింహవాడిలో నరసింహ సరస్వతి అను నామధేయముతో జన్మించి, శరీర మనో బుద్దులను నారాయణునికి అర్పించి ధర్మశాస్త్ర నిబద్ధుడై గోవింద నామములను గురుతుగా నిడి గురుముఖముగా పూజా విధానములు పునః పునః నేర్చుకొని కీర్తిని బడసెను.

అలా జీవితమును నరసింహ సరస్వతి ఆ నరసింహ వాడిలోని దత్త ప్రభువైన నృశింహ సరస్వతి యతికి సమర్పించి జీవితము గడుపుచూ ఒకనాడు తన మిత్రుడయిన అలౌకుని ఇంటికి అతిధిగా వెళ్ళెను. ఆ అలౌకునికి ఒక మిఠాయి దుకాణము కలదు. అక్కడ అలౌకుడు లేని సమయమున ఆ నరసింహ సరస్వతి అతని మిఠాయి దుకాణమున కూర్చొని మిఠాయినమ్మెను.

అక్కడ ఆ మిఠాయిలో తీపి సరిపాళ్ళు లేనందున అటువంటి దానిని అమ్మిన పాపానికి - పాపము నరసింహ సరస్వతికి ఆ పాపము అంటెను -

చూసితిరా తెలియక చేసిన తప్పు ఎంత దూరము పోవునో - కాని సరిగ్గా అదే సమయమున గురు కృప అతని మీద పడినది. సద్గురువు సదా కృపాళువు కనుక తన భక్తుల వెన్నంటియే యుండును. అందులో సందేహము లేదు. వెంటనే భంగపడవలసిన నరసింహ సరస్వతికి నవ విధ భక్తి మార్గములు కరతలా మలకమాయెను. అతనికి ఎవరో ఉపదేశించినట్లుగా "ఆత్మ యొక్క ప్రధానమైన స్వభావమే భక్తికి మూలము" అని తెలుసుకొన్నవాడయి - నారాయణ స్వభావాంకితమైన నరసింహ సిద్ధాంతమును భక్తి అనెడి మాలతో పోల్చుచూ తరించెను. అపుడు శివుడు ప్రత్యక్షమై నవ నరసింహ వైభవమును నిత్యమూ పారాయణ చేయుచూ తరించమని దీవించెను.

ఆ విభవము వలన అతడు మరల పునీతుడై మానవ జన్మ ఎత్తినసూ - మిఠాయి తీపి తక్కువైనదిగా అమ్మినాడు కావున అన్యకులములో జన్మించి విద్యాధికుడై భక్తి తత్పరలతో సుకర్మలు చేయుచూ - మహర్షుల దర్శన ప్రాప్తిని పొంది - కడకు బ్రహ్మోపదేశానికి అర్హుడై, బ్రాహ్మణ్యమును పొంది - గాయత్రీ జపాకుసుమాలతో అమ్మఐన దుర్గభవానికి ఆప్తుడై భువనేశ్వరి మాత దీవెనల నంది - మరల మృత్యుంజయ మంత్రో పాసనతో మరిన్ని యాగములు చేయుచూ ఆ దివ్య నరసింహుని కృపా కటాక్షములకు పాత్రుడాయెను. అపుడు భువనేశ్వరి ఐన అమ్మ ఆనందముతో అతనిని దీవించెను.

ధర్మా ధర్మ విచక్షణా మృతులై ఎవరైతే ఈ కథను చదివెదరో, వినెదరో భక్త వరదుడైన నరసింహుడు వారి వెన్నెంట తానే గురువై నించి తప్పక కాపాడును. వారి పాపములు తానే శమింపగా జేయును.

ఇతి వృత్తం - భగవాన్ ఉవాచ

సర్వ ధర్మాన్ పరిత్యజ్య మమేకం శరణం వ్రజః
అహంత్వాం సర్వ పాపేభ్య మోక్ష యశ్చామి మాం శుభం

హరిఓం

సర్వం శ్రీ షిరిడీ సాయినాధార్పణ మస్తు



ఐదవ కథ

# జన్మ సాఫల్యము

## సర్వము ఈశ్వర సంకల్పము

సర్వం బ్రహ్మర్భాతి విభావితే
ప్రశాంతం ప్రాప్తేషు సంతుష్యతాం
కర్మాది రూపం కర స్పర్శ భాజం
కార్యాణాం జయతే బ్రహ్మ స్థదాతు

అపురూపుమైన అంతర్జనిత విభావమునకు ఆరవ మెట్టు అవధూత విధానము. అదే దత్తాత్రేయుని ప్రభావాంశము. ఆదిలక్ష్మి అభయాంశము. దానివలన ఎందరో మహాత్ములు, అవధూతలు, అవతార పురుషులు అవతరించి మానవులను సంసార సాగరము నుండి తరిపం జేయగలందులకు భక్తి, జ్ఞాన, వైరాగ్యములనెడి దివ్య సంపదలను లోకమున ప్రతిష్ఠింపగా జేసి ధన్యులయినారు.

కలియుగ ప్రారంభమున ద్వారకలో వొకనాడు శ్రీ కృష్ణుడు ఉద్ధవుడు, అక్రూరుడు, శాండిల్యుడు, ఆది భక్తా గ్రేశ్వరులతో పరివేష్టుతుడై ఉన్నప్పుడు - లోక కళ్యాణార్థమై వారి కోరిక మేర నవ నారాయణులను స్మరించెను. వెంటనే ఋషభ చక్రవర్తి నూరుగురు కుమారులలోని 9 మంది అవధూత స్వభావములు గల నవ నాథులు ఆయన ముందుకి వచ్చిరి.

వారిలో వొకడు 'కవి' అనువాడు సేవా ధర్మము నుంచి, హరి అను వాడు విభూది మహిమతో భూమి నుంచి, మూడవ వాడు అంతరిక్షుడు - ఆకసమునుంచి, ప్రబుద్ధుడను 4వ వాడు అతనికి శిష్యుడుగానూ. అలాగే పంచ భూతాత్మక శక్తుల నుంచి పిప్పలాయనుడు, అవిర్హోత్రుడు, ధృమీళుడు, చమనుడు, కరభాజనుడు ఉద్భవించిరి. వారు దిగంబరులు, సిద్ధులు మహాత్ములే గాక నారాయణాంశ సంభూతులు.

శ్రీకృష్ణుడు స్మరించిన తోడనే వచ్చిన వారిని చూచి సంతసించి - వారితో - మహాత్ములారా - ఘోరమైన కలియుగము ఆరంభము కానున్నది. కావున మనమందరము కలిసి ఆ కలి యుగములో చరించి లోకమున భక్తి, జ్ఞాన,

వైరాగ్యములనెడి అపురూప శక్తులను అందరికీ పంచవలయును. ఇట్టి మహత్తరమైన కార్యము వొక్కరి వలన కాదు. కావున మీరందరూ నా ఆజ్ఞను మన్నించి పుడమిపై అవతరించిన చాలు - మీతో పాటూ నేను, నాకు సమదీటుగా శివుడు నివృత్తి రూపములోనూ, బ్రహ్మ ప్రవృత్తి రూపములోనూ - చిరంజీవి హనుమంతుడు సమర్ధుడుగా, కుబ్జ దృశ్య మనోగోచరముగా, శుకముని గొప్ప పండితుడుగా జన్మించి చరించుచూ ఇంత ఏల మనమందరము కలసి ఈ మహా యజ్ఞమును సఫలము చేయవలెనని అనగా - నవనాధులైన ఆ ముని పుంగవులు శ్రీకృష్ణునితో స్వామీ - మేము ఏ స్థలమున, ఎచట, ఏ విధముగా, ఎపుడు జన్మించవలయునో తెలుపమని కోరగా శ్రీమన్నారాయణ స్వరూపుడైన కృష్ణ పరమాత్మ వారితో -

మహాత్ములారా- కాలమే మీకు ఎప్పటికప్పడు ఆ నిర్వచనములను కడు సమర్ధవంతముగా తెలుపుతూ ముందుకు సాగును. అందులకు అనితర శక్తి వంతమైన అణిమాది అష్టసిద్ధులు, హైహిక భోగ సంపదాపరులు, తపోమయ సంపన్నులు, దానవేంద్రులు, బ్రహ్మ కర్మ స్వభావాది సుసంపన్నులైన వారు తమకు తాముగా వచ్చెదరు. అన్నింటా సమాహితుడనై చరించు నేను అందులకు ఆద్యుడను అని చెప్పగా - వారు సరేనని కార్యాచరణా బద్ధులయిరి. అటుపై కాలచక్రము విష్ణుచక్రము వలె తిరుగసాగెను.

ఎన్నియో మహా కార్యములు మర్మ గర్భముగా సాగినవి. కొన్నాళ్ళకు మరల నవ నాధులందరూ కాల మర్మము తెలిసిన వారయి బదిరినాథ్‌లో కలిసిరి. వారిలో కొందరు అక్కడే విద్యా దాతులుగా పుట్టి పెరిగిరి. మరి కొందరు పంచ భూతముల నుంచి తక్షణమే ఆవిర్భవించిరి - వారంతా కలిసి అక్కడ అత్రినందనుడైన దత్తాత్రేయుని కలిసి ఆయన దివ్యమహిమచే శివుని దర్శించి ఇలా ప్రార్థించిరి.

ఓ ఆది పురుషా, కామంతకా, ఫణి భూషణా, కైలాస వాసా, కమండల ధరా, ఋషభాధీశా, దానవాంతకా, దేవాదిదేవా, త్రిపురారి, త్రిశూల పాణి, పంచవక్త్ర త్రినయనా, భస్మాంగధరా, ఉమారమణా - పాహి పాహి అని అర్థించగనే మృత్యుంజయుడైన మహేశ్వరుడు వారికి దర్శనమిచ్చి ఏమి కావలయునో కోరుకోమనగా - వారు దయార్ద్ర హృదయుడైన శంకరుని దివ్య స్వరూపము చూచి



నమస్కరించి మాకు మానవులను సంసార తాపముల నుండి తరింప జేయు మార్గములను తెలుపుమనగా

శంకరుడు నవ్వుతూ - వో అవధూతలారా - దత్త కృప మీ చెంత నుండగా ఇక మీకు భయమేల? శంక లేల? అయినను అడిగితిరి కనుక చెప్పెదను వినుమని ఇలా వివరించెను.

ముందుగా సత్పురుషుల సాంగత్యము చేయువారికి, కర్మలను ఈశ్వరార్పణ గావించు వారికి, దేహమే నేనను బుద్ధిని విడనాడు వారికి, ఏకాంతమును వరించు వారికి, ఆత్మను తెలుసుకొన్నవారికి, అందు పరమాత్మ వున్నాడని గ్రహించువారికి - శుభాశుభములు సమధర్మనీయము గల వారికి, మీ వునికి తప్పక తెలియును. ఇది సాంప్రదాయ బద్ధమైనది. చర్విత చర్వణీయమైనది. అయిననూ అది అంత సులువుగా లభించునది కాదు. కర్మచేత, జన్మచేత శుద్ధీకరింపబడిన వాడే ఇందులకు యోగ్యులు - వారి వలన మీ కార్యములు సంభవమగును అనగానే -

నవనాధులు శివునికి నమస్కరించి కర్మ మార్గములోనే జ్ఞాన మార్గమును అన్వేషించుచూ కాలానుగుణముగా అదృశ్య రూపములో సంచరించుచూ జనులను ఉద్ధరింపసాగిరి.

విష్ణువైన పరమాత్మయే సదా గురు రూపమున వుండి తన యందు విశ్వాసము నుంచు వారలకు ప్రేరణ నిచ్చుచూ అనుగ్రహించి దరికి చేర్చుకొనును. ఆ విధముగానే ఎందరో పుణ్యాత్ములు భువిపైన సమర్ధుడైన ఆ దత్తసాయి సద్గురువును శరణు పొంది వారి అనుగ్రహమునకు పాత్రులయిరి. నవనాధ రూపములలో నవ్యతను చూపిరి.

జనన మరణ చక్రములలో పడు మానవుల సంచిత పుణ్య ఫలములు వారి భక్తి ప్రపత్తులు సరిగా వారి వెంటే వుండి వారిచే సదా పుణ్యకార్యములు చేయించును.

అలాగే వొకనాడు పరాశర మహర్షి లోక కళ్యాణార్థమై శ్రీ దత్త గురు చరిత యాగమును ప్రయాగలో చేయనిచ్చగించి ఎందరో మహా మునులను అందులకు సహాయ పడమని అర్థించగా వారు కర్మ వశమున తమ వల్ల కాదని వదిలి వేసిరి-

పరాశరుని హృదయము నారాయణాంకితమైనది. అట్టి వాని తలంపు భక్త వరదుడైన దత్త ప్రభువు కాదందునా - కాని సమయా సమయములు దైవా ధీనములు అందులకు దత్త ప్రభువైన శాయి నాధుడే సాక్షి.

అదే యజ్ఞమును మరల ప్రయాగలో అత్యంత మనోహరముగా చేయనిచ్చగించిన వాడయి బదరీ నాథ్‌లో ప్రాకృతముగా కొంతమందిని, పంచ భూతముల నుంచి కొంత మందిని రప్పించి వారిచే ఆ యజ్ఞమును మేము చేయుదము అని వప్పించి అందులకై అనుష్ఠాన ప్రయాణములు చేయించిరి. ఆపై ఎంతో మంది అదిష్టాన దేవతలను రప్పించి ఆ యజ్ఞమును దిగ్విజయముగా చేయించి, ధన్యతను చేకూర్చి, తానే స్వయముగా నిలచి ఎందరో ముముక్షువులకు బంధ విముక్తులుగా చేసి ముక్తి మార్గమును సుగమముగా చేసిరి. అది ఎప్పటికప్పుడు చర్వితచర్యమానమై దత్త పరంపరగా ధ్యాన పరంపరగా నవయోగ, నవసిద్ధ, నవనారసింహ వైభవములకు తార్కాణమై నవ్యమై నిలచియున్నది - నవవిధ భక్తి విధానములకు తార్కాణమైనది.

'యధా భావేత్ తథా ఫలేత్' అన్నట్లు బ్రహ్మ సంకల్పమే సృష్టి రచనకు జీవనాధారము. ఆ బ్రహ్మయే దత్త పరబ్రహ్మము. "నిమిత్తము లేనిదీ ఏ కార్యము జరుగదు", అని తెలుసుకొని ఎవరు చరించెదరో వారు ఉన్నతులై తప్పక నవనాధుల వలె సంతృప్తిని పొందెదరు. ఇది సత్యము. సత్సంగ సమ్మతము. సాధు జనితమైనది. చర్వితా చర్వితమైనది ఈ కథ లోక కళ్యాణార్ధము కొరకు సద్గురు శాయి బాబా సమ యోచితముగా సహకరించి అలనాటి కృష్ణుడై మరల అవతరించి అందరినీ అలరించి కృతార్ధులాగ జేసి తరింప జేయుచున్నాడు. ఈ మహావ్రతములో వొక క్షణమును వెచ్చించిన చాలు - అటువంటి వారు జన సాఫల్యమును పొంది ధన్యులగుదురు గాక -

సర్వే జనాః స్సుఖినో భవంతు.

బోలో సద్గురు సాయినాధ మహరాజుకీ జై

సర్వం శ్రీ శిరిడీ సాయినాధార్పణమస్తు



హరి ఓం తత్ సత్

ఆ తరువాత అందరూ కథాక్షింతలు తలపై వేసుకొని మిగిలినవి మరల దేవునిపై వేయువలయును.

## మహా నైవేద్యం

సుగంధాన్ సుకృతాన్ శ్చైవ ఘృత పాచితాన్
భక్ష్యం భోజ్యంచ లేహ్యంచ చోష్యం పానీయ మేవచ
ఇదం గృహాం నైవేద్యం మయాదత్తం విశ్వతారకాన్
అమృతమస్తు అమృతోపస్తరణ మసి

ఓం ప్రాణాయ స్వాహా -
ఓం అపానాయ స్వాహా -
ఓం వ్యానాయ స్వాహా -
ఓం ఉదాయన స్వాహా -
ఓం సమునాయా స్వాహా -

మధ్యే మధ్యే పానీయం సమర్పయామి

అమృతా పిదానమసి
ఉత్తరాపాసనం సమర్పయామి
హస్తౌ ప్రక్షాళయామి పాదౌ ప్రక్షాళ యామి
శుదాచమనీయం సమర్పయామి

## నీరాజనం (హారతి)

అందరూ అక్షింతలు పూలు తీసుకొని నిలబడి భక్తితో...

లక్ష్మీం క్షీర సముద్ర రాజ తనయాం
శ్రీరంగ ధామేశ్వరీం
దాసీ భూత సమస్త దేవ వనితాం
లోకైక దీపాంకురాం

శ్రీ మన్మంధ కటాక్ష లబ్ద విభవ బ్రహ్మేంద్ర గంగాధరాం త్వాం
త్రైలోకైక  కుటుంబినీం సరసిజాం వందేముకుంద ప్రియాం
సిద్ధలక్ష్మీ మోక్ష లక్ష్మీ జయలక్ష్మీ సరస్వతి
శ్రీ లక్ష్మీ వరలక్ష్మీచ ప్రసన్నా మమ సర్వదా

సర్వ మంగళ మాంగళ్యే శివే సర్వార్థ సాధికే
శరణ్యే త్ర్యంబకే దేవి నారాయణి నమోస్తుతే

నమోస్త నంతాయ సహస్ర మూర్తయే
సహస్రపాదాక్షి శిరోరు బాహువే
సహస్ర నామ్నే పురుషాయ శాశ్వతే
సహస్ర కోటి యుగధారిణే నమః

ఆనంద కర్పూర నీరాజనం సమర్పయామి

మంగళం కౌశలేంద్రాయ మహనీయ గుణాత్మనే
చక్రవర్తి తనూజాయ సార్వభౌమాయ మంగళమ్.

కర్పూర నీరాజనానంతరం శుద్ద ఆచమనీయం సమర్పయామి

హారతి అందరికినీ చూపించి "నమః పార్వతీ పతయే, హర హర మహాదేవ - శంభోశంకర అని గట్టిగా చెప్పవలయును.

**సువర్ణ దివ్య మంత్ర పుష్పం**

ఆవాహిత సర్వ దేవేభ్యో ఋషేభ్యో నమః
వేదోక్త దివ్య మంత్ర పుష్పం సమర్పయామి

**ప్రదక్షిణం - ప్రాయశ్చితం**

తనచుట్టూ తాను 3 సార్లు తిరిగి నమస్కరింపవలెను

యాని కానిచ పాపాని జన్మాంతర కృతానిచ
తాని తాని ప్రణశ్యంతి ప్రదక్షిణం పదే పదే



పాపోహం పాప కర్మాహం పాపాత్మా పాప సంభవః
త్రాహిమాం కృపయాదేవ శరణాగత వత్సలః

అన్యథాశరణం నాస్తి త్వమేవ శరణం మమ
తస్మాత్ కారుణ్య భావేనా రక్ష రక్ష జనార్ధన

అని చేతునున్న అక్షింతలు భగవంతుని పైన వేసి నమస్కరింపవలెను.

**అన్య ఉపచారములు అనగా సేవలు**

ఛత్రం సమర్పయామి - చామరం వీచయామి
నృత్య ధర్మయామి - గీతం శ్రావయామి
సమస్త రాజో ప్రచార - శక్త్యో పచార
షోడ శోపచో పూజం కరిష్యే -

**ఫల సమర్పణ**

ఇదం ఫలం మయాదేవ స్థాపితం పురతస్తవ
తేని మే సఫలా నాస్తిర్భవ జన్మ జన్మనీ

సర్వం శ్రీ లక్ష్మీ నారాయణాభ్యోం నమః
కాశీ విశ్వేశ్వరాయ నమః

అనఘా సహిత దత్తాత్రేయాభ్యోం నమః
ఆది లక్ష్మీ దేవ్యైనమః
అష్ట సిద్ధి దేవతాభ్యోం నమః
నవనాథ, నవ నరసింహ అపురూప నవ యోగ నవ సిద్ధ ఋషోభ్యోం నమః
ఓం నమో శిరిడీ సాయి నాధాయ నమః ఫలం సమర్పయామి

అని అక్షింతలు (ఇక్కడ ప్రార్థన పాటలు భజన చేయవచ్చును) తీసుకొని

యస్య స్మృత్యాచ నామోక్త్యా తపః పూజా క్రియాదిషు
న్యూనం సంపూర్ణతాం యామి సద్యో వందేతంపరాత్పరాన్

మంత్రహీనం క్రియా హీనం భక్తిహీనం జనార్ధన
యత్పూ జితం మయాదేవ పరిపూర్ణం తదస్తుతే

అనయా ధ్యానావాహనాది షోడ శోపచార
పూజాయచ భగవాన్ సర్వాత్మకః

శ్రీ దత్త, శ్రీ లక్ష్మీనారాయణ,నవ నారసింహ, అష్టసిద్ధి నవ నాధోభ్యోనమః
సుప్రీత సుప్రసన్నో వరదో భవతు

ప్రసాదం శిరసా గృహ్ణామి – తీర్థ ప్రసాదములు పంచవలయును

**ఉద్వాసన**

తరువాత –

ప్రధాన కలిశం కదిలించవలయును

యజ్ఞేన యజ్ఞమ యజంత దేవా
తాని ధర్మాని ప్రథమ న్యాసన్
తేహనాకం మహిమా నశ్యచంతే
యత్ర పూర్వే సాధ్యా స్సంతి దేవా –

శుభే శోభనే పునరాగమనాయచ –

సర్వం శ్రీ షిరిడీ సాయినాధార్పణమస్తు